# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




శనివారం అగస్త్యేశ్వరాల యంలో మృత్యుంజయ హోమం

లోపలి పేజీలో


విజయవాడ | సంపుటి:13 | సంచిక:269 | శుక్రవారం | మార్చి 07, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




- అవినీతి కంపులో కార్పొరేషన్ అధికారులు...
- కాసులకోసం ఏ కట్టడమైన సక్రమం చేయడమే...

# అక్రమం...అక్రమం...

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

# అంతా సక్రమమే...

- ఆ అక్రమ నిర్మాణాలు సక్రమంగా ఉన్నాయా...
- వరదలు వస్తే మీరు కాదుగా మునిగిపోయేది...
- మునిగితే వారే పోతారులే మురళీ..
- మనము మాత్రం మౌనంగా ముందుకు పోతే చాలులే...
- ఏసీపీ ,డిసిపి లు ఈ దరి దాపులో ఉండరా...
- సిటీ ప్లానర్ ఏసీకే పరిమితమా...
- పచ్చ కాగితాలు ఇస్తే పచ్చ పార్టీ ప్రభుత్వం లో కూడా....
- కూటమి ఎమ్మెల్యే నే ఓకే అంటే కట్టడాలు ఆపేదెవరు లే...
- ఎమ్మెల్యే కార్యాలయం ఏమి ఎప్పిందో...
- ఈ మురళీ మాయను కనుగొనే వారు కరువయ్యి నట్లే...
- కృష్ణమ్మా ఈ కలిమాయను ఓ కంటితో చూడమ్మ
- వీరి అవినీతికి అడ్డుకట్టవేసే వారు లేరా..
- గంధం ప్రసాద్ అందరికి గందం పూస్తే ..
- మురళి గౌడ్ తన వేణు గాణాన్ని విని పిస్తున్నాడా...
- ఓ మురళి ఏమిటీ అల్లరి...
- కన్నాలు వేశారు ...ఇప్పుడు అన్ని సున్నాలు వేసారే...
- నాడెందుకు తప్పయింది...నేడెందుకు ఒప్పులవుతున్నాయి...
- కరకట్ట చిత్రాలు లో కట్టలు ఎవరికి చెందాయ్...



## ఆపన్నులను ఆదుకునేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి

-సేవా కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువ చేసేందుకే విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఏర్పాటు

-తలసేమియా బాధితులకు ట్రస్ట్ ద్వారా అండగా నిలబడతాం

-ట్రస్ట్ నిర్వహణలో దాతలు, సిబ్బంది సహకారం మరువలేనిది

-ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి విజయవాడలో ట్రస్ట్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

ఆపన్నులను ఆదుకునేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. విజయవాడ టీచర్స్ కాలనీలో ఎన్టీఆర్ ట్రస్ట్ భవన నిర్మాణానికి నారా భువనేశ్వరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ...ఇప్పటివరకూ హైదరాబాద్ నుంచి ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు వీలుగా విజయవాడలో ట్రస్ట్ ఏర్పాటు చేస్తున్నామని భువనేశ్వరి తెలిపారు. 28 ఏళ్ల క్రితం ఎన్టీఆర్ ట్రస్ట్ ను స్థాపించినప్పుడు చంద్రబాబు గారు మాకు ఒకటే మాట చెప్పారు. ప్రజాసేవే పరమావధిగా పనిచేయాలని సూచించారు. ఏ నమ్మకంతోనైతే ఆయన ఈ బాధ్యతలు అప్పగించారో వాటిని చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్నాము. మాటల్లో చెప్పింది చేసి చూపిస్తున్నాము. ట్రస్ట్ ద్వారా ఇన్ని సేవా కార్యక్రమాలు నిర్వర్తిస్తున్నానంటే అందుకు మా టీం సభ్యులే కారణం. వారి సహకారం వల్లే ఇది సాధ్యమైంది. అలాగే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా మేము పేదలకు సేవ చేస్తున్నామంటే అందుకు దాతల సహకారం మరువలేనిది. విరాళం ఎంతన్నది ముఖ్యం కాదు. పేదలకు అండగా నిలబడాలన్న ఆశయం ఎంతో గొప్పది. 2026 ఫిబ్రవరి నాటికి విజయవాడలో ట్రస్ట్ భవనం నిర్మాణం పూర్తి చేసి సేవలు ప్రారంభిస్తాము. ఈ ట్రస్ట్ భవనంలో ఆఫీస్, బ్లడ్ బ్యాంక్, తలసేమియా సెంటర్లు ఏర్పాటు చేస్తాము. ఇటీవల విజయవాడలో తలసేమియా బాధితుల సహాయార్థం నిర్వహించిన యుఫోరియా మ్యూజికల్ నైట్ కు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. ఆ స్పందన మాలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలనే ఉత్సాహాన్ని కలిగించింది. ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే పేదల ముఖాల్లో చిరునవ్వు. ఎన్టీఆర్ స్ఫూర్తితో, చంద్రబాబు గారి ఆలోచనలు, సహకారంతో ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. త్వరలో హైదరాబాద్, వైజాగ్, తిరుపతి, రాజమండ్రిలో కూడా తలసేమియా సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నాము. అవి 24 గంటలూ పనిచేస్తాయి. ట్రస్ట్ ద్వారా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి ఇప్పటి వరకూ 7,531 మందికి శిక్షణ అందించాము. 2,500 మందికి ఉద్యోగాలు కూడా వచ్చాయి.

మిగతా 2లో

## ప్రతి ఒక్కరూ చదవాల్సిన పుస్తకం 'ప్రపంచ చరిత్ర'

-నా తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు మా కుటుంబంలో విశిష్టమైన వ్యక్తి

-ప్రపంచం పోకడలపై అధ్యయనం చేసి ఇటువంటి పుస్తకం తెలుగులో రాయడం అద్భుతం

-సమాజానికి మంచి పుస్తకాన్ని అందించినందుకు అభినందనలు





-వెంకయ్యనాయుడులో పవర్, పంచ్‌లు తగ్గలేదు...అప్పుడూ, ఇప్పుడూ అలాగే ఉన్నారు

-ప్రజలు మెచ్చుకునే ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ విధానాలు నిర్మలా సీతారామన్ ప్రయాణం స్ఫూర్తి దాయకం...భారత్‌ను బలమైన ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో ఆమె కృషి ప్రశంసనీయం



-తెలుగుజాతి అగ్రభాగాన ఉండాలన్నదే నా ఆశయం..భారీ లక్ష్యాలను సాధించి రాష్ట్ర భవిష్యత్‌ను మార్చాలన్నది నా కల

-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నంలో మాజీమంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకావిష్కరణకు హాజరైన సీఎం

2లో

## ఏపీలో తొలి కొకైన్ కేసు నమోదైంది వైసీపీ పాలనలోనే హోంమంత్రి వంగలపూడి అనిత

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి;



గంజాయిపై గత ప్రభుత్వం దృష్టి సారించకపోవడం వల్లే నేటి దుష్పరిణామాలకు కారణమని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాలు ఏ రూపంలో ఉన్నా ఉనికి లేకుండా చేస్తామని ఆమె స్పష్టం చేశారు. దీనికోసమే 30 శాతం ఫిట్ మెంట్ సహా టెక్నాలజీ గురించి తెలిసిన అధికారులు, అత్యాధునిక డ్రోన్లు, సీసీ కెమెరాలతో పటిష్ట ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు.ఐదుగురు మంత్రులతో కూడిన సబ్ కమిటీ ద్వారా విధివిధానాలు రూపొందించినట్లు తెలిపారు. గంజాయి సాగును 90 శాతం తగ్గించినట్లు హోంమంత్రి పేర్కొన్నారు. గంజాయి కేసుల్లో వైసీపీ పాలనలో 01.10.2023-31.05.2024 కాలంలో 1,995 మందిని అరెస్ట్ చేయగా.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్దికాలంలోనే 2,513 మందిని అరెస్ట్ చేసిందని గణాంకాలతో సహా వివరించారు.9 నెలల్లోనే 70 కేజీల స్వాధీనం చేసుకోవడం, గంజా యి మొత్తాన్ని ధ్వంసం చేయడం అందుకు నిదర్శనమన్నారు. గంజాయిలో పట్టుబడిన మూడు కేసులలో ఇటీవలే ఆస్తులను కూడా జప్తు చేసినట్లు శాసన మండలిలో హోంమంత్రి పేర్కొన్నారు. గురువారం శాసనమండలిలో వైసీపీ ఎంఎల్సీలు పండు రవీంద్రబాబు, ఇజ్రాయెల్, మహ్మద్ రుహుల్లా, శివరామిరెడ్డి, భరత్ అడిగిన ప్రశ్నలపై హోంమంత్రి అనిత సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆమో మాట్లాడుతూ గంజాయి కేసులో పట్టుబడితే ప్రభుత్వ సంక్షేమాన్ని తొలగించడంపై సమాలోచనలు చేస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా డ్రగ్స్ అమ్మితే మెడికల్ షాపులు సీజ్ చేస్తామని హెచ్చరించారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలనకోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో పాఠశాలస్థాయిలోనే అవగాహన చర్యలు చేపడుతున్నామన్నారు. టీచర్లు, ప్రిన్సిపళ్ల నేతృత్వంలో ఈగల్ కమిటీలు, మెగా పేరెంట్ మీటింగ్ లను ఏర్పాటు చేశామన్నారు. కోటి మంది చిన్నారులకు గంజాయిపై సదస్సుల ద్వారా అవగాహన కలిగించామన్నారు. గంజాయి కేసుల్లో ఎక్కువగా బాధితులవుతున్న అమాయక గిరిజన యువకులకు శిక్ష పడకుండా ముందస్తు అవగాహన పెంచుతామన్నారు. గంజాయి నిర్మూలనకు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరం ఏకమవ్వాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సోషల్ మీడియా సహా ఓటీటీ, ఇన్స్టా రీల్స్ లో జరిగే విషప్రచారంపట్ల ప్రత్యేక నిఘా పెడతామన్నారు. గంజాయిపై చర్యల పట్ల వైసీపీ ఎమ్మెల్సీ భరత్ సూచనలను హోంమంత్రి అనిత స్వాగతించారు. సరిహద్దు రాష్ట్రాలైన ఒరిస్సా, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, చత్తీస్‌గఢ్ రాష్ట్రాలతో సమన్వయం చేసుకునేలా గంజాయి నిర్మూలనపై విశాఖపట్నం వేదికగా త్వరలో అంతర్గత సమావేశం నిర్వహించనున్నట్లు హోంమంత్రి వెల్లడించారు. ఏపీలో తొలి కొకైన్ కేసు ఘనత వైసీపీ ప్రభుత్వానిదే : హోంమంత్రి కౌంటర్కూటమి ప్రభుత్వం వచ్చాక గంజాయి కేసులు పెరిగాయన్న వైసీపీ ఎంఎల్‌సీ బొమ్మి ఇజ్రాయెల్ వ్యాఖ్యలపై హోంమంత్రి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో సీఎం ఇంటికి సమీపంలోనే గంజాయి కొట్టి ఒక యువతిపై సామూహికంగా అఘాయిత్యం చేసినా స్పందించని విషయాన్ని ఆమె ఈ సందర్భంగా ప్రస్తావించారు. తొలి కొకైన్ కేసు కూటమి ప్రభుత్వంలో నమోదైందన్న వైసీపీ ఎంఎల్సీ ఇజ్రాయెల్ ఆరోపణలపై గట్టిగా కౌంటర్ ఇచ్చారు. దేశంలో మొట్టమొదటి కొకైన్ కేసు ఏపీలో నమోదైంది 2021 జగన్ పాలనలోనేనని స్పష్టం చేశారు. విశాఖపట్నం మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 3 గ్రాముల కొకైన్ స్వాధీనం, 8 మంది నిందితులను అరెస్ట్ చేయడాన్ని ఆధారంగా తేల్చి చెప్పారు. గుంతకల్ ఒకటో పట్టణ ఠాణా పరిధిలో 20.64 గ్రాముల కొకైన్ పట్టుబడింది, ఆ కేసులో ఏడుగురు అరెస్ట్ అయింది కూడా గత ప్రభుత్వ 2022 హయాంలోనేనన్నారు. ఉత్పత్తి,తయారీ, నిల్వ,రవాణా, ఎగుమతి, దిగుమతి, వాడకం , ప్రేరేపించినా అన్నీ నేరాలేనని ఎవరు చేసినా శిక్ష తప్పదన్నారు. జైళ్లలో ఎస్టీలు ఎక్కువ శాతం గంజాయి కేసుల్లో మగ్గుతుండడం పట్ల హోంమంత్రి విచారం వ్యక్తం చేశారు.

ప్రజాభూమి

## హుద్-హుద్ ఇళ్లనుఅందించాలి : ఎమ్మెల్యే గౌతి శిరీష



ప్రజాభూమి పలాస:
హుద్ -హుద్ ఇళ్లపై పలాస ఎమ్మెల్యే గౌత శిరీష గురువారం అసెంబ్లీ సమావేశంలో మాట్లాడారు 2014లో హుద్ -హుద్ బాధితులకు సీఎం చంద్రబాబు నాయుడు ఇళ్ల స్థలాలను కేటాయించారని అన్నారు వాటి నిర్మాణాలు పూర్తయిన అనంతరం ప్రభుత్వం మారిపోవడంతో అది పాడయ్యాయి అని అన్నారు కూటమి ప్రభుత్వం వాటిపై దృష్టి సారించి ప్రతిదారులకు అందజేయాలని ఎమ్మెల్యే గౌత శిరీష కోరా

# అక్రమం...అక్రమం...అంతా సక్రమమే...

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)
అవినీతి అనేది ఒక వ్యక్తి లేదా ఒకరి లాభం కోసం అక్రమ ప్రయోజనాలను పొందేందుకు లేదా అధికారాన్ని దుర్వినియోగం చేయడానికి అధికారంలో ఉన్న వ్యక్తి లేదా సంస్థచే నిర్వహించబడే ఒక రకమైన నిజాయితీ లేక నేరపూరిత నేరం.అక్రమం అన్యాక్రాంతం ఏదైనా సరే కాసులిస్తే కార్పొరేషన్ లో కానీ పని ఏదీ లేదంటూ ఉండదు.ప్రజలు కట్టే టాక్స్ తో జీతాలు తింటూ కూడా లంచాలు ఇవ్వనిదే అదే ప్రజ లకు పనిచేసే వెసులుబాటు లేకుండా పోతుంది బెజవాడ కార్పొరేషన్ లో.ప్రభుత్వ నిబంధనలు కేవలం ఒక సామాన్యుడికే తప్ప మిగిలిన వారికి ఏ నిబంధనలు వర్తించవు అన్న సంస్కృతి ఇక్కడ చోటు చేసుకుంది. గత ముఖ్యమంత్రి గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం పునరుద్ధరణ చేస్తా నని గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేస్తే అవి గాడ్సే నిలయాలుగా మరాయన్న అపవాదు లేకపోలేదు. బెజవాడ నగరం సహజంగా నే అభివృద్ధి చెందుతుంది. రాజధాని అమరావతి పరిధిలోకి విజయవాడ ఉండటం కూటమి ప్రభుత్వం అమరావతి అభివృద్ధి కి ప్రణాళికలు వేస్తుండటం తో నగర అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఎన్నో కట్టడాలు వెలుస్తున్న కార్పొరేషన్ నుంచి అనుమతులు ఏ మేర తీసుకుని నిర్మాణాలు చేపడుతున్నారో అదంతా కార్పొరేషన్ లో ఉన్న అవినీతి తిమింగళాలకే తెలియాల్సి ఉంది. ఇక్కడ ప్రధానంగా బిల్డర్ లు కార్పొరేషన్ అధికారులతో కుమ్మక్కై అనుమతుల విషయం లో ఆమ్యామ్యా చేసుకుంటూ అంతా పని కానిచ్చేస్తున్నారు. టిపిఓ లు అయితే సచివాలయం సెక్రటరీ ద్వారా కొన్ని చేస్తే మరి కొన్ని నేరుగా వారే అనుమతి ఇచ్చేస్తున్నారు.ఇంకొందరు అయితే సిటీ ప్లానర్ కు అమ్యామ్యా లు అప్పజెప్పి అనుమతులు ఇప్పిచ్చేస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. గతంలో టిపిఓ గంధం ప్రసాద్ ,ఏసీపీ జగదీష్ లు అయితే వారు ఆడిందే ఆట పాడిందే పాట గా లంచాలు ఇస్తే ఓకే లేకుంటే కట్టడాలు కూల్చివేయడం చేసేవారు.ఇలాంటి సంఘటనలు బోలెడు ఉన్నాయి.ఈ అవినీతి తిమింగళాలు తిన్న కాసులు, చేసిన కక్కుర్తి పనులు అయితే లెక్కలేనన్ని.ఈ తప్పుడు అధికారులకి కార్పొరేటర్లు భాగస్వామ్యం అవ్వడం కలిసి వచ్చింది. గత ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ మెజార్టీ వైసీపీ వారే ఉండటం కట్టడాలు కుంభకోణం భారీగా జరిగాయి.భవానిపురం ఏరియాలో ఇప్పటికీ ఐరన్ యార్డ్ లో అనుమతులు లేనివి కొన్ని ,అనుమతి ఇంటి కోసం తీసుకుని వ్యాపార సముదాయాలు నిర్మాణం చేసేవి కొన్ని.ఇదంతా అక్కడి కార్పొరేటర్ల కనుసన్నల్లోనే ఈ అవినీతి గంధం ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగాయి. ఇదంతా సిటీ ప్లానర్ కు తెలిసిన భవానిపురం ఏరియాలో ఉన్న వైసీపీ కార్పొరేటర్ చక్రం తిప్పుతున్నారు.కూటమి ప్రభుత్వం వచ్చినా కూడా వైసీపీ కార్పొరేటర్ల కబంధ హస్తాల్లో నే అక్రమ కట్టడాలు జరుగుతున్నాయంటే ఇది కూటమి ప్రభుత్వ వైఫల్యమా లేక అధికారుల అవినీతి రాజ్యం ఇంకా ఏలుబడి సాగిస్తుందా అనేది అర్థం కావడం లేదు. ఇప్పటికయిన మున్సిపల్ కమిషనర్ ద్యానచంద్ర ద్యాస పెడతాడా లేక ఆయన్ని కూడా దారీ మళ్లించారా అన్నది అర్థం కావడం లేదు. ఏమున్నది ఏమున్నది ఎటూ చూసిన అవినీతి అక్రమ కట్టడాలే అగుపిస్తోంటే అందుకు కనీస చలానా లు కూడా కట్టించకుండానే కట్టడాలకు అనుమతులు ఇస్తూ కాసులు లాక్కుంటే కట్టడి చేసే వారు ఇంకేవరన్నది అర్థం చేసుకోవచ్చు.[ నిర్మిస్తున్న నిర్మాణాలు ఏది సక్రమం ఏది అక్రమం అనేది తెలియకుండా సచివాలయ సిబ్బంది మొదలు అనుమతుల ఇచ్చే అధికారుల వరకు సంచులు నింపుకుంటూ సంతకాలు చేస్తూ చేష్టలుడిగి న పనులు చేస్తుంటే ఇక సచివాలయ సిబ్బంది సిటిప్లానర్ లను ఏమి చేస్తారో చూడతరమా అని పురపాలక ప్రజలు చర్చించుకుంటున్నారు. మచ్చుకకు కొన్ని చూస్తే 40 డివిజన్ పరిధిలో కృష్ణా నది కరకట్టపై అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్న ఆడిగేనాదుడు లేక పోయారు. అక్కడి కొందరి అండదండలతో అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే ఇక అడ్డుకట్ట వేసేందుకు ముందుకురాకపోవడం విశేషం. ఇక సిటీ ప్లానర్ సంగతి చెప్పిన అలివికానిది.గతంలో ఉన్న టిపిఓ ఒక ఇంటి నిర్మాణ విషయంలో పోలీసుకాలనిలో పత్రికా కథనం వస్తే కూల్చివేస్తే సిటీప్లానర్ చర్యలు చేపట్టి స్థానిక సిబ్బంది పై సస్పెన్స్ సరెండర్ చేసి మళ్లి అదే బీల్డింగ్ పూర్తి చేయించిన ఘనత ఈయనకే దక్కుతుంది.ఇక ఏసీపీ డీసీపీ లు ఉన్నా దోచుకుని దాచుకోవడమే సరిపోతుంటే ఇక అక్రమ నిర్మాణాలు ఆగేది ఎలా అన్నది డాలర్ల ప్రశ్న.ఇక అక్కడి బిల్డింగ్ ఇన్స్పెక్టర్ మురళీ గౌడ్ మాయలు అయితే చెప్పడానికి అలివికావడం లేదు.ప్లానింగ్ సెక్రటరీ లతో చక్కగా ప్లాన్ వేయించి షెడ్ లు కూల్చడం,కాసులిస్తే కట్టడాలు కట్టించి కామ్ గా ఉండటం జరుగుతుంది. ఇన్ని జరుగుతున్న సిటీ ప్లానర్,కమిషనర్ ధ్యాన చంద్ర ఏమి ద్యాస పెడతారో వేచిచూడాలి

## ఆపన్నులను ఆదుకునేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి

మొదటిపేజీ తరువాయి
అలాగే కుప్పంలో 150 మంది మహిళలకు టైలరింగ్, జ్యూట్ బ్యాగ్ తయారీ, సిల్క్ దారంతో గాజుల తయారీ, చికెన్ కారీ ఎంబ్రాయిడరీ లో శిక్షణ ఇచ్చాము. చంద్రబాబు గారు మహిళలు ఆర్థికంగా పైకి రావా లి, వారి కాళ్లపై వాళ్లు నిలబడాలని ఎపుడూ చెబుతుంటారు. డ్వాక్రా ఏర్పాటుతో అది ఆచరణలో చేసి చూపించారు కూడా.

ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, ఉపాధి కల్పన ..ట్రస్ట్ ద్వారా సంజీవని ఆరోగ్య క్లీనిక్ లు నడుపుతున్నాము. ఈ క్లీనిక్స్ వల్ల ఒక లక్షా 60 వేల 290 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించాము. ఇందుకోసం రూ. 4 కోట్ల 2 లక్షల 50 వేలు ఖర్చు చేశాం. ట్రస్ట్ ద్వారా 14 వేల 56 హెల్త్ క్యాంప్స్ కూడా నిర్వహించాము. వీటి ద్వారా 20 లక్షలమందికి ప్రయోజనం కలిగింది. ఇందుకోసం రూ. 22.43 కోట్లు ఖర్చుయింది. ట్రస్ట్ ఆధ్వర్యంలో గండిపేటలో స్కూల్, మహిళఆ డిగ్రీ కాలేజ్ నిర్వహిస్తున్నాము. అందులో వచ్చిన లాభాలతో చల్లపల్లిలో స్కూలు నిర్వహిస్తున్నాము. పేద, తల్లిదండ్రులు లేని పిల్లలకు ఆ స్కూల్లో ఉచితంగా విద్య అందిస్తున్నాము. ఇందులో 2 వేల 20 మంది చదువుకుంటున్నారు. 6వ తరగతి నుంచి ఇంటర్ వరకూ చదువు చెప్తాము. చల్లపల్లి స్కూల్లో పిల్లల క్రమశిక్షణ చూస్తే నాకు ఎంతో సంతోషం కలుగుతుంది. పేదలు, తల్లిదండ్రులు లేని వారికి జీవితం విలువ బాగా తెలుస్తుంది. అందుకే వారంతా పట్టుదలతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధి స్తున్నారు.

విపత్తుల్లో ఆపన్నహస్తం ..విపత్తుల సమయంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆప న్నులకు సేవలు అందించాము. ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా స్వదేశానికి తీరుకొచ్చాం. కేరళలో వరదలు, హుద్ హుద్, తిత్లీ తుఫాన్, కర్నూలు వరదలు, విజయవాడ వరదల సమయంలో బాధితులకు ఎన్టీఆర్ ట్రస్ట్ అండగా నిలిచింది. ఉచితంగా మందులు, ఆహారం పంపిణీ చేయడం జరిగింది. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున న్యూట్రిఫుల్ యాప్ ను నిర్వహిస్తున్నాము. ఇందులో 16 మంది న్యూట్రిషనిస్టులు, డాక్టర్లు అందుబాటులో ఉంటారు. బీపీ, షుగర్, అధిక బరువు వంటి సమస్యలపై వీరు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తారు. ట్రస్ట్ ద్వారా స్త్రీ శక్తి కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నాము. మహిళలకు టైలరింగ్ లో శిక్షణ ఇవ్వడం ద్వారా 7 వేలమందికి పైగా మహిళలు ఆర్థిక ప్రయోజనం పొందారు. ఇందుకోసం రూ. 20 లక్షలు ఖర్చు చేశా ము. అలాగే అన్ని దానాల్లో రక్తదానం గొప్పదంటారు. ట్రస్ట్ ద్వారా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశాము. అర్ధరాత్రి తలుపు తట్టినా రక్తం ఇచ్చేందుకు ముందుకొస్తున్న డోనర్లకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. తలసేమియా వ్యాధిగ్రస్థులకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. యుఫోరియా మ్యూజికల్ నైట్ వంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని నారా భువనేశ్వరి తెలిపారు.

విరాళాలు అందించిన పలువురు దాతలుఎన్టీఆర్ ట్రస్ట్ భవన నిర్మాణ శంకుస్థాపన సందర్భంగా పలువురు దాతలు విరా ళాలు అందించారు. ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాల్లో తాము భాగస్వాములు అవుతున్నందుకు గర్వంగా ఉందన్నారు. ట్రస్ట్ ద్వారా సేవలు ముందుకు తీసుకెళ్లేందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ నారా భువనేశ్వరి ధన్యవాదాలు తెలిపారు. శంకుస్థాపన కార్యక్రమానికి ముందు బెంజిసర్కిల్ లోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో భువనేశ్వరి ప్రత్యేక పూజలు చేశారు.

## ప్రతి ఒక్కరూ చదవాల్సిన పుస్తకం ‘ప్రపంచ చరిత్ర’

ప్రజాభూమిప్రతినిధి,విశాఖపట్నం :-
కొన్నివేల సంవత్సరాల మానవ పరిణామ క్రమాన్ని, ప్రపంచ చరిత్రను పుస్తక రూపంలో తెలుగులో రచించడం అద్భుత ప్రయత్నం. చరిత్రను ప్రతి ఒక్కరూ చదవాలి. దగ్గుబాటి వెంకటేశ్వరావు పుస్తకం రాస్తారని నేను అనుకోలేదు. స్వతహాగా రచయిత కానటువంటి రచయిత దగ్గుబాటి వెంకటేశ్వరరావు. ఎవరూ రాయని విధంగా పుస్తకాన్ని రాశారు. ప్రతి ఇల్లు, ప్రతి లైబ్రరీలో ప్రపంచ చరిత్ర పుస్తకం ఉండాలి. సమయం దొరికినప్పుడు నేను కూడా ఈ పుస్తకం పూర్తిగా చదువుతాను. నాటి ఆచారాలు, ఆహారపు అలవాట్లు, వ్యవసాయం వంటి అంశాలను పుస్తకంలో పొందుపరిచారు. లోతుకు వెళ్లి, సాధించాలనే తపన ఉంటేనే పుస్తకం రాయడం సాధ్యం అవుతుంది. యుద్ధాలు, సామ్రాజ్యాల ఆవిర్భావం, మత పెద్దల పెత్తనాలు, ఖండాల విభజన, బానిస వ్యవస్థ, అభివృద్ధి.. ఇలా ఏ విషయాన్ని వదిలిపెట్టకుండా ఈ పుస్తకంలో వెంకటేశ్వరావు ప్రస్తావించారు. భాష కళలు, వాస్తు, శిల్పం, భూ సంస్కరణలు, సామాజిక న్యాయం, భూస్వామ్య వ్యవస్థ, రాజులతో పాటు ఏపీలో ప్రజాపాలన గురించి కూడా వివరించారు.

అచ్చుయంత్రం, సాంకేతిక విప్లవం, భవిష్యత్తులో ఏం జరుగుతోందో కూడా ముందుగానే ఊహించి తెలిపారు. ఇలాంటి మంచి పుస్తకం రాసిన వెంకటేశ్వరావును అభినందిస్తున్నాను. పుస్తకా విష్కరణ కార్యక్రమం ఆత్మీయ సమ్మేళనంగా ఉంది. మా కుటుంబం నుంచి మంచి రచయిత అధ్యయనం చేసి పుస్తకాన్ని సమాజానికి అందించారు’ అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మాజీమంత్రి, ఎంపీ దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ చరిత్ర పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం విశాఖపట్నంలోని గీతం యూనివర్సిటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నా తోడల్లుడు వెంకటేశ్వరరావు మా కుటుంబంలో విశిష్టమైన వ్యక్తిదగ్గుబాటి వెంకటేశ్వరరావు నాకు తోడల్లుడు. మా కుటుంబంలో ఒక విశిష్టమైన వ్యక్తి. ప్రతి అంశాన్ని లోతుగా ఆలోచిస్తారు. మేమిద్దరం ఒక స్ఫూర్తినిచ్చే ఎన్టీఆర్ దగ్గర ఓనమాలు నేర్చుకున్నాం. ఎన్టీఆర్ మాకు అప్పగించిన బాధ్యతలు నిర్వర్తించేవారం. వెంకటేశ్వరరావు డాక్టరు... డాక్టరు చేశాక ప్రాక్టీస్ చేయాలి. కానీ మంత్రిగా ఉండి(నవ్వుతూ) డాక్టర్గా ప్రాక్టీస్ చేశారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా, పార్లమెంట్ సభ్యునిగా పనిచేశారు. అందరం ఏదో ఒకచోట తిరగాలని అనుకుంటాం గానీ పుస్తకం రాయాలని అనుకోం. మా కుటుంబంలో వెంకటేశ్వరరావు రిలాక్స్గా, జోవియల్గా ఉంటారు. ఇటీవల నన్ను కలిసినప్పుడు ఆయన్ను చూసి కొన్ని అనుమానాలను గురించి ప్రస్తావించాను. ఏ విధంగా సమయం గడిపి సంతోషంగా ఉంటున్నారని ప్రశ్నించాను. దానికి వెంకటేశ్వరరావు సమధానం చెప్తూ....ఉదయం బ్యాడ్మింటన్ ఆడుతాను, పిల్లలతో కాసేపు ఆడుకోవడం, స్నేహితులతో మాట్లాడటం, సాయంత్రం ఇంట్లో పిల్లలకు కథలు చెప్పి నిద్రపోతానని చెప్పారు. పేకాట కూడా ఆడతానని(నవ్వులు చిందిస్తూ) చెప్పారు. ఇప్పటికి వెంకటేశ్వరావు 5 పుస్తకాలు రాశారు. మొదటి పుస్తకం ఒక చరిత్రలో కొన్ని నిజాలు అని రాశారు. తర్వాత తెలుగువారి చరిత్ర-వేర్పాటువాదం, ప్రపంచతత్వం-నాయకత్వం, ప్రపంచ దేశాలు-పాలనా వ్యవస్థల అనే పుస్తకాలు రచించారు. ఇప్పుడు ప్రపంచ చరిత్ర పుస్తకం రాశారు. అగ్రదేశాలన్నీ యువరక్తం లేక బాధపడుతున్నాయి. టెక్నాలజీ ఉంది.. కానీ ఆపరేట్ చేసే మనుషులు లేని పరిస్థితి తలెత్తింది. కానీ భారతదేశం అదృష్టదేశం. మన దేశానికి కావాల్సినంత యువశక్తి ఉంది. చరిత్రను సృష్టించే అదృష్టం భారత దేశానికి వచ్చింది.’ అని సీఎం చంద్రబాబు అన్నారు. వెంకయ్యానాయుడులో పవర్, పంచ్లు తగ్గలేదు‘1978లో నేను, వెంకయ్య నాయుడు ఎమ్మెల్యేలుగా మొదటిసారి గెలిచాం. అప్పటికీ ఇప్పటికీ ఆయన పవర్ తగ్గలేదు... పంచులు పెరుగుతున్నాయి. ఎప్పుడూ అచ్చతెలుగులో మాట్లాడుతుంటారు. చిన్నకుటుంబంలో పుట్టి అంచలంచలుగా ఎదిగి ఉపరాష్ట్రపతి అయ్యారు. గీతం యూనివర్సిటీని గతంలో కూల్చాలని చూశారు. ఎంవీవీస్ మూర్తి ఒక చరిత్ర సృష్టించారు. గీతం యూనివర్సిటీని ఎందుకు నెలకొల్పాల్సి వచ్చిందని ఒకసారి అడిగాను. మా రెండో అబ్బాయికి కాలేజీలో సీటు ఇవ్వలేదు... అందుకే మంచి వ్యవస్థను పెడతాను అని ఛాలెంచ్ చేసి గీతం యూనివర్సిటీని పెట్టానని ఆయన నాకు చెప్పారు.’ అని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఆత్మస్థైర్యాన్ని పోగొట్టుకోవడానికి సిద్ధంగా లేనుఆర్థిక సంస్కరణలు 1991లో వచ్చాయి. మాజీ ప్రధాని పీవీ నరసింహరావు ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారు. గతంలో అమెరికా బెస్ట్ అనేవారు... ఇప్పుడు ఇండియన్స్ బెస్ట్ అంటున్నారు. అందులో తెలుగువారు అగ్రభాగాన ఉన్నారు. అశ్రద్ధ లేకుండా కష్టపడితే వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర విజన్ సాకారమవుతుంది. నాలోని ఆత్మస్థైర్యాన్ని పోగొట్టుకోవడానికి నేను సిద్ధంగా లేను. నాలో ఓవర్ కాన్ఫిడెన్స్ ఉందని వెంకయ్యానాయుడు అన్నారు... ఓవర్ కాన్ఫిడెన్స్ మాత్రమే కాదు... బలమైన నమ్మకం ఉంది. దేశాన్ని మోదీ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చాలనుకున్నప్పుడు నా తెలుగుజాతి అగ్రభాగాన ఉండాలన్నది నా ఆశయం.’ అని సీఎం ఉద్ఘాటించారు. ఇంకొంత ట్రీట్మెంట్ అవసరంమగవారికంటే మహిళలు బాగా పని చేస్తారు. నిర్మలా సీతారామన్ ఒక సాధారణ కుటుంబంలో జన్మించారు.

బీజేపీలో ఒక్కో మెట్టు ఎక్కుతూ ఎదిగారు. 2014లో మొదటిసారి రాజ్యసభకు ఎంపీగా ఏపీ నుంచి ఎంపికై కేంద్రమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. నరేంద్రమోదీ ఆశయాల కోసం నిరంతరం పని చేస్తున్నారు. ప్రజలు మెచ్చుకునే ఆర్థిక మంత్రిగా కార్యక్రమాలు చేపట్టారు. వరుసగా 8వసారి కేంద్ర బడ్జెట్ను ప్రవేశపెట్టారు. 2014 నాటికి 10వ స్థానంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను 5వ స్థానానికి తీసుకొచ్చారు. భవిష్యత్తులో 3వ స్థానానికి వస్తుంది... దీనికి మనమంతా అభినందించుకోవాల్సి ఉంది. వెంటిలేటర్పై ఉన్న రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన మందులతో వెంటిలేటర్పై నుంచి బయట పడగలిగాం. పూర్తిగా కోలుకోవాలంటే ఇంకా కొంత చికిత్స అవసరం. రాష్ట్రాభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సహకరిస్తున్నారు.’ అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

## విద్యార్థులు క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

### టిబి హెల్త్ విజిటర్ లలిత కుమారి పిలుపు



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ పశ్చిమ:
క్షయ వ్యాధి పట్ల విద్యార్థులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని కొత్తపేట లోని షేక్ రాజాసాహెబ్ మినీ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలోని టి బి విభాగం టి బి హెల్త్ విజిటర్ లలిత కుమారి పిలు పునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ టి బి విభాగం అధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్న టి బి నియంత్రణ మాసోత్సవాలు సందర్భంగా గురువారంఅవగాహన సదస్సు నిర్వహించారు. ఫిబ్రవరి 24 నుండి మార్చి 24 వరకూ ఈ క్షయ నియంత్రణ అవగాహన కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తపేట లోని నగర పాలక సంస్థ అన్నపూర్ణ దేవి ఉన్నత పాఠశాల విద్యార్థులకు లలిత కుమారి విద్యార్థులకు క్షయ వ్యాధి నియంత్రణ జాగ్రత్తలు వివరించారు. అన్నపుర్ణదేవి పాఠశాలలో 8వవిద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. టి బి వ్యాది నియంత్రణ కోసం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగేటి.బి హెల్త్ విజిటర్ లలిత కుమారి తో పాటుగా ట్రీట్మెంట్ సుపర్ వైజర్స్ ఫ్రాన్సిస్, జోసెఫ్ తంబి,తదితరులుపాల్గొన్నారు

## మా ఇంటిని కబ్జాకోరుల నుంచి కాపాడండి

### -షాపుల అద్దెదారుల నుంచి ప్రాణహాని -సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు వృద్ధ దంపతుల మొర



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
తమ భవనంలోని షాపుల్లో అద్దెకు వుంటున్న వారు తమ భవనాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, వారి నుంచి తమకు ప్రాణహాని వుందని, తమను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లురక్షించాలని వృద్ధదంపతులు మద్దుల దామోదరం, మద్దుల లక్ష్మీ అనంత రాజేశ్వరి ఆవేదన వ్యక్తంచేసారు. గురువారం వన్ టౌన్ తారాపేట పీనా మొహమ్మద్ వీధిలోని తమ భవనం వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతుఅద్దెదారులు తమను అష్టకష్టాలు పెడుతున్నారని చెప్పారు. మద్దుల దామోదరం మాట్లాడుతు 70ఏళ్ల వృద్ధుడినైన తనపైషాపుల అద్దెదారులు మానుకొండ శ్రీనివాస్, మిరియాల హరీష్, అల్లాడ నరసింహారావు ఒక పథకం ప్రకారం తమపైఅక్రమ కేసు పెట్టారని అన్నారు. తాము ఈ పాతబిల్డింగ్ స్థానంలో కొత్త నిర్మాణం చేపడతామని గతంలో అద్దెదారులకుచెప్పామని, వారు కోరినట్లుగా దఫదఫాలుగా రెండు సంవత్సరాలు టైం ఇచ్చామని చెప్పారు. తాము షాపులు ఖాళీచేసిఇస్తామని వారు తమకు వ్రాసి ఇచ్చారని, అయితే దుర్బుద్ధితో వారు ఇప్పుడు వృద్ధులమైన మేము చనిపోతే ఆ స్థలాన్ని తమసొంతం చేసుకునేందుకు కుట్ర పన్నారని ఆవేదన వ్యక్తంచేసారు. తాము షాపులు ఖాళీచేసేసామని చెప్పిన అద్దెదారులుతాము జెసిబితో షాపులు తొలగించాలని చూసినపుడు ఆయా షాపుల్లో కొంత సామాన్లు ఉంచడం చూసి ఖంగుతిన్నామని,,వెంటనే షాపుల కూల్చివేతను ఆపేసామని చెప్పారు. అయితే అప్పటికే పథకం ప్రకారం కుట్రతో వున్న అద్దెదారులు తమషాపులను అక్రమంగా కూలగొట్టినట్లు వన్ టౌన్ పోలీసుస్టేషన్లో కేసు పెట్టారని అన్నారు. తమకు షాపుల అద్దెదారులుచేసిన నమ్మకద్రోహం విషయమై వన్ టౌన్ పోలీసులకు తెలియచేసామని, అయితే వారు తమ ఫిర్యాదును తీసుకోవడంలేదని, తమను తమ స్థలం వద్దకు వెళ్లవద్దంటున్నారని ఆవేదన వ్యక్తంచేసారు.

తమను తీవ్రమైన మానసిక ఆందోళనకుగురిచేసి తాము చనిపోయేలా చేసి కోట్లాది రూపాయల విలువైన తమ పాత భవనాన్ని అందులోని షాపులను కబ్జాచేసేందుకు అద్దెదారులు పన్నాగం పన్నారని వివరించారు. ఈ లోగా అద్దెదారులు అనధికారికంగా మళ్లీ షాపుల గోడలుకడుతున్నారని చెప్పారు. మా ఏకైక కుమారుడు అమెరికాలో వుంటున్నాడని, మేము ఈ ఆవేదనతో మరణిస్తే తమ స్థలాన్నికబ్జా చేయాలని అద్దెదారులు శ్రీనివాస్, హరీష్, నరసింహారావు చూస్తున్నారని చెప్పారు. మానుకొండ శ్రీనివాస్ భార్యచాముండేశ్వరి తమను ఎంతో వేధిస్తున్నారని, జనసేన నాయకుల పేర్లు చెప్పి బెదిరిస్తున్నారని వారు చెప్పారు. గుంటూరుజనసేన పార్టీ ఆఫీసు నుంచి వీర మహిళలుగా వచ్చామని చెబుతూ తమను బెదిరిస్తున్నారని వారు చెప్పారు. ఈ విషయమైతమకు న్యాయంచేసి తమను కాపాడాలని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లను వేడుకుంటున్నామనిచెప్పారు

అక్టోబర్,



ప్రజాభూమి



# అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

ప్రజా భూమి ముద్దనూరు



వండర్లా పరిధిలోని కొత్తపల్లె గ్రామ సమీపంలో సునపరాలపల్లె రహదారి పక్కన అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల సమాచారం సునపరాల పల్లె రహదారి పక్కను వ్యక్తి మృతి చెందాడని సమాచారం అందడంతో పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి విచారించగా మృతుడు భుక్కరాయసముద్రం బద్రంపల్లి గ్రామానికి చెందిన బుల్లి అశోక్ గుర్తించినట్లు తెలిపారు. గ్రామస్తులు అతనికి సబ్ గ్రామానికి ఫోన్ చేసి బందువులకి తెలపడంతో బందువులు ఫిర్యాదు మేరకు మృతుడు కి 10 సం"ల క్రితం సునీత ఆలూరు గ్రామం, కర్నూలు జిల్లా కు చెందిన అమ్మాయితో వివాహం అయినట్లు, 3 సం"ల క్రితం సునీత వివాహేతర సంబంధం పెట్టుకొని వెళ్లిపోయినట్లు , అప్పటినుండి మృతుడు తాగుడుకు బానిస అయినట్లు, 15 రోజుల క్రితం తన భార్య వద్దకి వెళ్లి వచ్చాడు మళ్లీ 3 రోజుల క్రితం ఇంటికి వచ్చి తిరికి మళ్లీ తన భార్య వద్దకి పోయి వస్తాను అని చెప్పాడని బంధువులు పేర్కొన్నట్టు పోలీసులు తెలిపారు. గురువారం ఉదయం చనిపోయాడని సమాచారమని తెలిసిందని బంధువులు పేర్కొన్నారు.మృతుడు అధికంగా తాగడం వల్లనైనా, ఏ ఇతర కారణాల వల్లనైనా చనిపోయి ఉంటాడనే ఫిర్యాదు పై కేసు నమోదు పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి తరలించి చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# సాయినాధునికి ప్రత్యేక పూజలు-అన్నదాన కార్యక్రమం

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధి గాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ ముక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు . అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటికి రావాల్సిన అన్ని పన్ను బకాయిలను వసూలు చేయాలి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీకి రావాల్సిన ఆస్తిప న్ను ఇంటి పన్ను,ఇతర అన్ని రకాల పన్ను బకాయి లను వసూలు చేయాలి అని మున్సిపల్ కమిషనర్ రాముడు సిబ్బందికి సూచించారు. గురువారం స్థానిక మున్సిపల్ కా ర్యా ల య ం ల ో ని . డి . ఎ వ్ ం . ఎ ఆదేశానుసారం మున్సిపల్ కమిషనర్ డి రాముడు మున్సిపల్ ఇంజినీర్ చిదానంద రెడ్డి,మున్సిపల్ రెవెన్యూ అధికారి ముని కుమార్ తో కలిసి పురపా లక సంఘం పరిధిలోని 18 వార్డు సచివాలయం కార్యదర్శులతో ఆస్తిపన్ను,నీటిపన్ను వంద శాతం వసూళ్ల చేయు విషయమై సమీక్షా సమావేశం నిర్వహించారు.సచివాలయం సిబ్బంది ప్రతి ఒక్కరూ ఆయా సచివాలయం నోడల్ అధికారి తో కలసి ఉదయం.8 నుండి గం11లవరకు,సాయంత్రం 3 ల నుండి 5 గంటలవరకుఆస్తిపన్ను, నీటిపన్ను వసూళ్లకు తప్పక హాజరై వంద శాతం పన్ను వసూళ్లకు కష్టపడాలని సూచించారు.ఇప్పటికే అధిక శాతం వసూలు చేసిన ఎస్బిఐ కాలని,

# ఘనంగా వైఎస్ఆర్సీపీ నేత ఎస్వీ సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

## - పార్టీ నాయకుల మధ్య భారీ కేక్ కటింగ్

ప్రజాభూమి, వేంపల్లె



వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక ఆయన నివాస గృహంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ కటింగ్ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి మధ్య సతీష్ రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా తమ అభిమాన నేత సతీష్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు తమ మధ్య నిర్వహించడం సంతోషంగా ఉందని, ఆయన నిండూ నూరేళు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని వైఎస్ఆర్సీపీ శ్రేణులు ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మునీర్, సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు, నాయకులు రామచంద్రారెడ్డి, రవిశంకర్ గౌడ్, మునీర్, రాజ్ కుమార్, మున్నా, అంజి, బాలాజీ, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై ఎమ్మెల్సీ దువ్వాడ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి....

## రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ తిరుమాని కుమార్ స్వామి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై ఎమ్మెల్సీ దువ్వాడ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర అగ్ని కుల క్షత్రియ డైరెక్టర్ తిరు మాని కుమార్ స్వామి తీవ్రంగా ఖండించారు, గురువారం ఆయన కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలో ఆయన స్వగృహం వద్ద ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని తిట్టమని మీకు ఆ స్క్రిప్ట్ ఎవరు పంపించారని, ఆ స్క్రిప్ట్ చదవటానికి మీకు ఎంత ఇచ్చారు చెప్పండి. ఇప్పటికి స్వపక్షము లో విపక్షముల ప్రజా సమాసాలపై పోరాటం కొనసాగిస్తున్న జనసేన పార్టీ మాత్రమే అని వైఎస్ఆర్సిపి పార్టీ కాదనిప్రతిపక్ష హెూదా అనేది అడుక్కోకూడదు అది ప్రజా అభిమానం తో సంపాదించుకోవాలని కానీ మీకు ప్రజలు మిమ్మల్ని మీ పార్టీ ని తిరస్కరించారని,ఒక్కసారి అధికారం ఇచ్చినందుకే రాష్టాన్ని భ్రష్టు పఠించారు , ఆలయాలు ధ్వాంసం చేసారు , ఆర్థిక విధ్వంసం చేసారు, రౌడీలను , క్రిమినల్స్ ను , సంఘవిద్రోహ శక్తులను పెంచి పోషించారు . జరిగిన నష్టాన్ని పూడ్చి మళ్లీ రాష్టాన్ని ప్రగతి పదం నడిపించే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తుందని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి వాగ్దానాని నెరవేరుస్తుందని

మీ నాయకుడు జగన్ కోసం కాకుండా ప్రజల కోసం పని చేసుంటే మీకు ఈ పరిస్థితి వచ్చేది కాదు , ఇప్పటికైనా బుద్ధి తెచుకోకుంటే మీరు మీ పార్టీ కనుమరుగైపోవటం కాయం. మీ నీచ, స్వార్ధ రాజకీయాలు మాని ప్రజల కోసం పనిచేయండి , రాష్ట్ర అభివృద్ధి కి సహకరించాలని సూచించారు,




# ఏపీ పీజీసెట్ ను రద్దు చేయాలి

## -శాపంగా మారిన జీఓ నెంబర్ 77 రద్దు చేయాలి-డిగ్రీలో ఆన్ లైన్ ప్రవేశాలను రద్దు చేయాలి

## -ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలరాజు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత విద్యామండలి నిర్వహిస్తున్న పీజీ కామన్ ఎంట్రన్స్ పరీక్ష రద్దు చేసి యూనివర్సిటీలే ప్రవేశ పరీక్షను నిర్వహించేలా అవకాశం కల్పించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలరాజు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వలరాజు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ చైర్మన్ హేమచంద్రరెడ్డి, కార్యదర్శి న జీర్ అహమ్మద్ లు చేసిన దారుణమైన విధానాలు, రాష్ట్రస్థాయి పీజీ పరీక్ష ప్రవేశాలు పూర్తిస్థాయిలో తగ్గిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. 2021 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్సిటీలలో పూర్తి స్థాయిలో వివిధ విభాగాల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఉమ్మడి పీజీ ప్రవేశ పరీక్ష నిర్వహించడం ద్వారా విద్యార్థులకు సంబంధిత నోటిఫికేషన్ గురించి పూర్తి వివరాలు తెలియకపోవడంతో ఎంతో మంది ఉన్నత విద్యకు దూరం కావడం జరిగిందని వాపోయారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నత విద్యలో విద్యార్థుల సంఖ్యను తగ్గించి ఆదాయం చేకూర్చేందుకు చైర్మన్ హేమచంద్ర రెడ్డి కుటిల నీతిని ప్రయోగించి అసంబద్ధంగా, ఆక్రమంగా, సమయం కాని సమయంలో నోటిఫికేషన్ విడుదల చేస్తూ అడ్మిషన్లలో కూడా నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. ఉన్నత విద్యలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వర్సిటీలలో చదివే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వెనుకబడిన వర్గాల విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన మిగిలించుకొని ఇతర పథకాలకు డబ్బులు మళ్లించారని, గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు గుర్తించి ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో పీజీ ఉమ్మడి ప్రవేశ పరీక్షలు నిర్వహించకుండా, ఆయా సంబంధిత వర్సిటీలకే పీజీ ప్రవేశ పరీక్షలు నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత విద్యా శాఖ మంత్రి లోకేష్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ కామన్ ఎంట్రన్స్ పరీక్షను రద్దు చేస్తానని, జీఓ నెంబర్ 77 రద్దు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక మాట మార్చారని, యూనివర్సిటీలు స్వయంగా ప్రవేశ పరీక్షలు పెట్టడం వలన విద్యార్థుల చేరిక పెరుగుతుందని, వర్సిటీకి ఆదాయం కూడా వస్తుందని దానితో పాటుగా పీహెచ్ డి పూర్తి చేసుకున్న వారికీ ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ పీజీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్ష రద్దు చేయకపోతే యూనివర్సిటీల బంద్ కు కూడా పిలుపునిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. డిగ్రీ ఆన్ లైన్ విద్యా విధానాన్ని రద్దుచేసి ఆఫ్ లైన్ ప్రవేశాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఆన్ లైన్ ప్రవేశాల వల్ల విద్యార్థులు తమకు ఇష్టం వచ్చిన కళాశాలలో చేరలేక ఉన్నత విద్యాశాఖ కేటాయించిన కళాశాలలో చేరాలని తెలియజేయడంతో విద్యార్థులకు ఇష్టం లేక, కళాశాలకు వెళ్లలేక విద్యను మానేసే పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ కళాశాలలు, విశ్వవిద్యాలయాలు విద్యార్థులు లేక భవిష్యత్తులో మూసివేసే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యారంగ సమస్యలను గుర్తించి పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీఓ నెంబర్ 77 రద్దు చేయాలన్నారు, పీజీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ రద్దు చేయాలని, డిగ్రీ ఆన్ లైన్ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సత్యసాయి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమూర్తి, నియోజకవర్గ కోశాధికారి పవన్, పట్టణ కార్యదర్శి గోపి, నాయకులు జహీద్, నూర్, భానుప్రకాష్, అమీన్ తదితరులు పాల్గొన్నారు.

# అంబరానంటిన నారీ ఫెస్ట్ సంబరాలు: హాజరైన వీసీ ప్రసన్నశ్రీ, కలెక్టర్ ప్రశాంతి

## ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఆదికవి నన్నయ యూనివర్సిటీలో మూడు రోజుల పాటు నిర్వహించిన నారీ ఫెస్ట్ సంబరాలు అంబరాన్ని అంటాయి. గురువారం నారీ ఫెస్ట్ ముగింపు సమావేశాన్ని యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించారు. విశ్వవిద్యాలయ ప్రాగణంతో పాటు అనుబంధ కళాశాలల విద్యార్థులు, స్థానిక మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ, కలెక్టర్ పి.ప్రశాంతి, డాక్టర్ పద్మ, కేంద్ర కారాగారం డీఎస్పీ వసంత కుమారి, ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ డా.పి.ఉమమహేశ్వరిదేవి హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ నారీ ఫెస్ట్ 2025, అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో మూడు రోజుల పాటు ఎంతో విజయవంతంగా జరిగాయన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, సృజనాత్మక హస్తకళలు, పుష్పాలంకరణ, హెల్తీ బేబీ, మామ్మ మనవరాలు వంటి కార్యక్రమాలకు మహిళల నుండి విశేష స్పందన వచ్చిందన్నారు. 'యాక్సిలరేట్ యాక్షన్'. ఇది లింగ సమానత్వం వైపు వేగంగా, మరింత ప్రభావవంతంగా ముందుకు సాగవలసిన ఆవశ్యకత ఉందన్నారు. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం మార్చి 8వ తేదీన ఫిబ్రవరి 1917లో రష్యాలో జరిగిన చారిత్రాత్మక మహిళల సమ్మె జ్ఞాపకార్థం ఐక్యరాజ్యసమితి 1975లో మార్చి 8వ తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింద న్నారు. విభజనలతో సంబంధం లేకుండా వివిధ రంగాలలో మహిళల సహకారాన్ని గుర్తించడానికి, ప్రపంచవ్యాప్తంగా మహిళల హక్కుల కోసం వాదిస్తూ సాధికారతను ప్రోత్సహించడానికి మహిళా దినోత్సవాన్ని ఏటా జరుపుకుంటున్నామన్నారు. కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి మహిళా వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ ఉండటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఆకాశంలో సగం ఉన్న మహిళలు ఎంత మంది తోటి మహిళలకు సహకరిస్తున్నారు, ప్రోత్సహిస్తున్నారనే విషయాన్ని ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. సమాన హక్కులు కోసం పోరాడుతున్న క్రమంలో తోటి మహిళల పట్ల ఏ విధంగా వ్యవహరిస్తున్న అనే అంశాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. మంచి విషయాలను చెప్పడం కంటే ఆచరణాత్మకంగా చూపించడం మేలు అని చెప్పారు. కందుకూరి వీరేశలింగం పంతులు మహిళల హక్కుల కోసం చేసిన కృషిని వివరించారు. వంద మాటలు చెప్పడం కంటే ఒక మంచి పని చేయడం మేలని వీరేశలింగం చెప్పిన మాటలు గుర్తు చేశారు. ఎంపవర్మెంట్ గురించి అవగాహన పెంచుకోవాలని, హక్కుల కోసం పోరాటాలు చేయాలని తెలియజేశారు. సమానత్వపు హక్కును నేటి నుండి అలవాటు చేసుకోవడం, ఆత్మవిశ్వాసంతో ముందుగు సాగడం అలవర్చుకోవాలని సూచించారు. అలాగే రాపర్తి రామా ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగ ఆధ్వర్యంలో డా.కె.సుబ్బారావు సహకారంతో ప్రాక్టికల్ యోగ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.తరువాత అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అలాగే మూడు రోజుల పాటు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులను, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్, ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పద్మ విశ్వనాధుల, కేంద్ర కారాగారం డీఎస్పీ వసంత కుమారి, ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ డా.పి.ఉమమహేశ్వరిదేవి రాజానగరం ఎం.ఆర్.ఓ. జి.సత్య అనంత లక్ష్మి దేవి, జిల్లా ప్రభుత్వాసుపత్రి పిల్లల వైద్యురాలు ఇంద్రజ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ దంతవైద్యుల దినోత్సవం

## డాక్టర్ అడ్డాల సేవలు యువతకు ఆదర్శనీయం.... అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో అంతర్జాతీయ దంతవైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ దంత వైద్యులు కాకినాడ ఐడిఎ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ ను అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ డాక్టర్ అడ్డాల సత్యనారాయణ గారి సేవలు యువతకు ఆదర్శమని అన్నారు. డాక్టర్ అడ్డాల గత 26 సంవత్సరాలుగా కాకినాడ మరియు పరిసర గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందిస్తున్నారని కొనియాడారు. డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ"ప్రతి సంవత్సరం మార్చి 6న అంతర్జాతీయ దంతవైద్యుల దినోత్సవం జరుపుకుంటామని,

ఈ రోజు దంతవైద్యుల సేవలను గుర్తించే మరియు నోటి ఆరోగ్యం గురించి అవగాహన కల్పించేందుకు నిర్వహించబడుతుంది అని అన్నారు.


దంత వైద్యం లో ఇప్పుడు ఎంతో ఆధునీకరణ చోటుచేసుకున్నదని, దంతాలు ఎంత పాడయిన కూడా తీయకుండా కాపాడే వైద్య పరికరాలు ఇప్పుడు ఉన్నాయని,మంచి నోటి ఆరోగ్యం వలన మన శరీర ఆరోగ్యం కూడా బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు , గౌరీ ప్రియ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఛలో పిఠాపురం పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాభూమి, వి.ఆర్.పురం



ఈనెల 14వ తేదీన పిఠాపురంలో జరగబోయే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవంలో జన సైనికులు పాల్గొని విజయవంతం చేయాలని జనసేన పార్టీ వి.ఆర్.పురం మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,జనసేనా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ, ఆదినారాయణ అన్నారు. గురువారం స్థానిక రేఖపల్లి ఏ ఎస్ డి ఎస్ కార్యాలయ సమావేశ మందిరం వద్ద జానసేనా పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ జనసేన పార్టీ అవతరించి నేటికీ 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఎన్నో అవమానాలు, ఒడిదుడుకులు ఎదుర్కొని రెండు చోట్ల ఓడిపోయినా అధైర్యపడకుండా ప్రజల మధ్యన తిరుగుతూ, ప్రజా సమస్యలపై పోరాటాలు చేసిన పవన్ కళ్యాణ్ కష్టానికి రాష్ట్ర ప్రజానీకం మొత్తం ఒక్కసారిగా జనసేన వైపు చూసే విధంగా పోటీ చేసిన 21 స్థానాల్లో పూర్తిగా విజయం సాధించి, ఘనంగా జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా మార్చి 14వ తేదీన జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి అందరూ ఐక్యమై, మన నాయకుడు పవన్ కళ్యాణ్ కు తోడుగా నిలవాలని, అందరూ ఐక్యతతో పిఠాపురంలో జరగబోయే సభలు విజయవంతం చేయాలని కోరారు. పి. ఆదినారాయణ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి సరైన సమయంలో అవకాశాలు వస్తాయని, వ్యవస్థలో మార్పు రావాలంటే జనసైనికుల వలనే సాధ్యమని అన్నారు. మండల కమిటీ ఆధ్వర్యంలో పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్య మరియు మరికొన్ని సమస్యలపై మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ కుర్ల రాజశేఖర్ రెడ్డి, లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కాకి స్వామి, వి ఆర్ పురం మండలం ఉపాధ్యక్షురాలు వాగులు ప్రమీల రాణి, కూనవరం మండల అధ్యక్షులు దాసరి నరేంద్ర కుమార్, చింతూరు మండల అధ్యక్షులు మడివి రాజు, కూనవరం సర్పంచ్ మల్లపల్లి హేమంత్ గాంధీ, కూనవరం వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు, రాగల సురేష్, వి ఆర్ పురం మండల ప్రధాన కార్యదర్శి కోట్ల మోహన్ రెడ్డి, కార్యదర్శి బాగుల అంజనరావు, ములకాల కిషోర్ కుమార్, కోట్ల విజయరామరాజు, ముంజపు సాయిరాం, కనుగుల శ్రీనివాస్ రెడ్డి, పెడపెట్ల పవన్ కళ్యాణ్, చోడే గంగాధర్, మాదిరెడ్డి భూషణం, ముంజపు శ్రీరామ్, కెచ్చల పోసిరెడ్డి, ముత్యాల దుర్గాప్రసాద్,అందెల శ్రీరామ్ మూర్తిరెడ్డి,కోట్ల రాజిరెడ్డి , నాగరాజు పాల్గొన్నారు.



# సిఎంఆర్ ఆఫ్ చెక్కులు రూ.12.5 లక్షలు లబ్ధిదారులకు అందజేత



ప్రజాభూమి, జీలుగుమిల్లి

వీధి సమస్యలతో బాధపడుతూ చికిత్స పొందుతున్న లబ్ధిదారులకుపోలవరం శాసనసభ్యులు సిఫార్సు మేరకు లబ్ధిదారులకు సుమారు 12,05, లక్షలు రూపాయిల సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేశారు.జనసేన పార్టీ మండల అధ్యక్షులు సమక్షంలో లబ్ధిదారులకు చెక్కులందించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అందజేశారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ధన్యవాదము మా సిఫారసు మేరకు బడుగు బలహీన, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చేయూత గా ఇప్పటివరకు మా నియోజకవర్గంలో సుమారు 70 చెక్కులు అందించడం గిందని ఆయన అన్నారు. అందుకు కృతజ్ఞతలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి - పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలిపారు.

# అమ్మవారి ఆశీస్సులు అందరి పైన ఉండాలి

## బిజెపి జిల్లా కార్యదర్శి- ప్రసాద్



ప్రజా భూమి, జీలుగుమిల్లి

శ్రీ శ్రీ శ్రీ జగదాంబ అమ్మవారి ఆశీస్సులు అందరి పైన ఉండాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ కోరారు. ఈ సంవత్సరం నుండి ఉత్సవాలు అత్యంత వైభోగంగా నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు ఆలయ కమిటీ కు సహకరించాలని కోరారు. ముందుగా అమ్మవారికి పుష్ప పూజ, కుంకుమ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు గుడ్ల రాము, ప్రధాన కార్యదర్శులు సుబ్బారెడ్డి, లక్ష్మణ్ బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు అమ్మవారి కుంకుమను వితరణ చేశారు.

# 8న మూడవ డివిజన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి,ఏలూరు:

మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నగర కార్పొరేషన్ పరిధి 3వ డివిజన్ లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యురాలు జాలా సుమతి బాలాజీ తెలిపారు. గురువారం స్థానిక టిడిపి మూడవ డివిజన్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమతి బాలాజీ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అగ్రభాగాన ఉంటున్నారని, కూటమి ప్రభుత్వంలో మహిళలకు సముచిత ప్రాధాన్యత లభిస్తుందన్నారు. మహిళా రక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు.మహిళా దినోత్సవ సందర్భంగా ఈనెల 7వ తేదీ డివిజన్లో పలు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడలలో అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి మహిళా దినోత్సవం సందర్భంగా బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) దంపతులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నగరపాలక సంస్థలోని మహిళలకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.వీరబత్తి న వనిత,షేక్ రిజ్వానా సుల్తానా బేగం, తుల్లు మల్లీ మణి,జాలా అరుణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో కాంటాక్ట్ ఉద్యోగి మృతి



ప్రజా భూమి, కామవరపుకోట

కామవరపుకోట మండలం సాగిపాడు లో-ఒక పామాయిల్ తోటలో కాంట్రాక్టు బేస్ లో పనిచేస్తున్న షిఫ్ట్ ఆపరేటర్ & హెల్పర్, స్తంభంపై ఎల్ సి- తీసుకుని పనిచేస్తుండగా గుండు బోయిన జాను (23) విద్యుదాఘాతంతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఎల్ సి. రిటర్న్ ఇవ్వడంతో అక్కడికక్కడే షిఫ్ట్ ఆపరేటర్ మృతి చెందినట్లు చెప్పారు. తడికలపూడి పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరిల్లు దగ్ధం



ప్రజాభూమి, వి.ఆర్.పురం.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరిల్లు దగ్ధమైన సంఘటన గురువారం మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి రామవరం పంచాయితీ పరిధిలోని రామవరం పాడు గ్రామంలో సోల నరసింహారావు కు చెందిన తటాకుల ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యి పూర్తిగా అగ్నికి హహుతి అయింది. ప్రమాదం జరిగిన సమయంలో రామవరం గ్రామంలో ఆ ఇంట్లో ఎవరూ లేరని, అందరూ మిర్చి కోతలకు పొలం పనికి వెళ్లారని అన్నారు. ఇంట్లో ఉన్నట్టు వంట సామగ్రి, మంచాలు, బట్టలు మొత్తం పూర్తిగా అగ్నికి ఆహుత య్యాయి, దీంతో బాధితులు కట్టుబట్టలతో రోడ్డున పడ్డారని తెలిపారు. అదే ఇంట్లో ఒరిస్సా నుంచి వచ్చిన వలస మిర్చి కూలీలు 15 మంది వుంటున్నారని, వాళ్ల సామన్లు బట్టలు , నిత్యావసరాలు కష్టపడి పనిచేసిన 1 లక్ష 30 వేలు నగదు కాలి బూడిద అయ్యాయి. ఇలాంటి సంఘటన అదే ఇంట్లో జరగడం ఇది మూడో సారి అని, ఇంతకు ముందు కూడా మొత్తం కాలిపోయి కట్టు బట్టలు తప్ప ఏమీ మిగలలేదని, ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు వివిధ సంస్థలకు సంబంధించిన వాళ్ళు కూడా స్పందించి సహాయం చేసే దాతలు ఉంటే బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## బాధితులకు రెవెన్యూ సిబ్బంది 25 కేజీల బియ్యం పంపిణీ

అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న ఆర్ఐ రామకృష్ణ, వీఆర్వో హైమావతి సంఘటనా స్థలానికి చేరుకొని, అగ్ని ప్రమాదం జరిగిన విధానం తెలుసుకొని, పంచనామా నిర్వహించి బాధితులకు 25 కేజీల బియ్యంను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆర్ఐ రామకృష్ణ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేరని, అదే ఇంట్లో వలస కూలీలు కూడా ఉన్నారని, వాళ్లు కష్టించి పనిచేసిన నగదు లక్షా ముప్పై వేల నగదు, బట్టలు, వంట సామాన్లు, ఇంటి యజమాని సామాన్లు, బట్టలు, మంచాలు అన్ని అగ్నికి ఆహుతి అయినట్లు తెలుసుకున్నామని తెలిపారు.

# శ్రీశ్రీశ్రీ జగదాంబ అమ్మవారినీ దర్శించుకున్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



శ్రీశ్రీశ్రీ జగదాంబ అమ్మవారి 68వ కూడా వార్షికోత్సవ తిరునాళ్ల జీలుగుమిల్లి మండల కేంద్రంలో కొలువై ఉన్న అమ్మవారికి పూజా కార్యక్రమాలు చేసి,దర్శించుకుని, తిరునాళ్లు ప్రారంభించిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు.జీలుగుమిల్లి మండలంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి మొన్నటి వరకు ఒక్క శాసనసభ్యులు లేరు. నేడు నేను శాసనసభ్యులుగా ఉన్నానంటే అమ్మవారి కృపయే అని నేను బలంగా నమ్ముతున్నాను. అమ్మవారి 68వ వార్షికోత్సవ తిరుణాలు, మునుపెన్నడు లేనివిధంగా, సుమారు పాతికమంది కమిటీ సభ్యులను నియమించి, అంగరంగ వైభవంగా చేయడానికి, మా వంతు సహాయంతో, దాతలు సాకారంతో, అమ్మవారి దయతో ముందుకు వెళ్తున్నాము అన్నారు. కొన్ని మెడికల్ క్యాంప్లు కూడా ఏర్పాటు చేయడం జరిగింది.ఎటువంటి అసాంఘిక కార్యక్రమలు, అవాంఛనీయ సంఘటనలు, అపశృతులు జరగకుండా ఈ 6రోజులు పోలీసు డిపార్ట్మెంట్ వారు పర్యవేక్షణలో ఉంటుంది. నేను కూడా ప్రతి గంట గంటకు పరిస్థితులు గురించి ఆరా తిస్తుం టాను. కావున భక్తులందరూ ,కుటుంబ సభ్యులతో వచ్చి, అమ్మవారిని దర్శించుకుని, సకల ఐశ్వర్యం, ఆరోగ్యలతో ఉండాలని,యావత్ మంది భక్తులకు స్వాగతం పలికారు. ఆలయ కమిటీ నిర్వహణలో శాసనసభ్యులకు గరగలతో స్వాగతం పలికి అమ్మవారి అమ్మవారి ప్రాంగణానికి తీసుకొని వచ్చారు. ప్రాంగణంలో పూజా కార్యక్రమాలు నిర్వహింపజేసి, భక్తులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమనుగు రవి , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చాట్రాత్ ప్రసాదు, జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము , టిడిపి మండల అధ్యక్షులు సుంకువల్లి సాయి , మండల బిజెపి అధ్యక్షులు గుడ్ల రాంబాబు , ఆలయ కమిటీ చైర్మన్ చిర్రి వెంకటేశ్వరావు , కమిటీ సభ్యులు, ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# ఆదివాసీ మహిళా ఉద్యోగస్తులను వేధిస్తే తగిన గుణపాఠం చెబుతాం: ఆదివాసీ కొండరెడ్ల సంఘం.

ప్రజాభూమి,బుట్టాయిగూడెం



ఆదివాసి మహిళా ఉద్యోగస్తులను వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని, తగిన గుణపాఠం చెబుతామని ఆదివాసి కొండరెడ్ల సంఘం హెచ్చరించింది. ఆదివాసి కొండరెడ్ల సంఘం స్థానిక పత్రికలకు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో రాజానగరం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులను, విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను, వర్కర్స్ ను కోయ మేళం, కొండ రెడ్డి మేళం అని జాతి వివక్షత చూపుతూ, అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయులు ఇచ్చిన పిర్యాదుపై ఆదివాసీ టీచర్స్ జాయంట్ ఎక్షన్ కమిటీ,ఆదివాసీ కొండరెడ్ల సంఘం నాయకులు స్పందించి ప్రధానోపాధ్యాయురాలిపై శాఖపర మైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారికి పిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయకార్యదర్శి నడపాల సోమరాజు మాట్లాడుతూ విద్యాలయాలలో జాతి వివక్షత ఉండకూడదని అన్నారు. ఎటువంటి వివక్షతలకు విద్యార్థులు గురికాకుండా, సక్రమమైన విద్యాబుద్ధులను అందించే గురుతరమైన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. వివక్షత చూపితే సరైన విద్యను అందించలేరని అన్నారు. రాజానగరం పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయురాలు పనిచేసిన ప్రతీ చోట జాతి వివక్షతతోనే వ్యవహరి స్తున్నారని అన్నారు.అక్కడ పనిచేసే ఉపాధ్యాయులపై జాతి వివక్షత చూపడమే కాకుండా, విద్యార్థుల పట్ల,విద్యార్థుల తల్లిదండ్రుల పట్ల,పాఠశాలలో పని చేస్తున్న వర్కర్ల పట్ల కూడా జాతి వివక్షతతోనే వ్యవహరించేవారని ఆవేదని చెందారు. ఏజెన్సీ ప్రాంత విద్యాలయాలలో జాతి వివక్షత చూపితే తాట తీస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతి వివక్షత చూపిస్తున్న ప్రధానోపాధ్యాయురాలి విద్యార్హత సర్టిఫికెట్లపై కూడా అనుమానం వ్యక్తం చేస్తూ, తగిన విచారణ జరపాలని కోరారు. ఏజెన్సీలో వివక్షత చూపే ఉపాధ్యా యులు పనికి రారని, అటువంటి ఉపాధ్యా యులను నాన్ షెడ్యూల్ ప్రాంతానికి బదిలీ చేయాలని అన్నారు. ఆమెపై ఉన్న నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారంపై కేసు నమోదు చేసి, విచారణ చేయాలని డిమాండ్ చేశారు. రాజానగరం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిపైశాఖాపరమైనచర్యలు తీసుకోక పోతే ఆదివాసీ ఉద్యోగ సంఘాలు,ఆదివాసీ ప్రజా సంఘాలు పోరాటం తీవ్రతరం చేస్తాయని హెచ్చరిం చారు. అదేవిధంగా ఐ.టి.డి.ఏ పాఠశాలలో గల వివిధ సమస్యలపైన, రాబోయే పదవ తరగతి పరీక్షలపైన చర్చించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమానికి టీచర్స్ జాయంట్ ఎక్షన్ కమిటీ నాయకులు మొడియం గంగరాజు,చిర్రి దేవరాజు, సోదెం రాజు, వెంకటేశ్వరరావు, పాయం పోసియ్య, కొండరెడ్డి సంఘ జిల్లా ఉపాధ్యక్షులు వేట్ల ముత్యాలరెడ్డి ,కె.ప్రతాప్ రెడ్డి తదితరులు హాజరైనట్లు పేర్కొన్నారు.

# ఆశా కార్యకర్తల అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికం:సీఐటీయూ, ప్రజా సంఘాల మానవహారం...

ప్రజాభూమి, బుట్టాయగూడెం



రాష్ట్ర వ్యాప్తంగా ఆశా కార్యకర్తలను అక్రమ అరెస్ట్ లు చేయడం అప్రజాస్వామికమని సిపిఎం పార్టీ పోలవరం మండల కార్యదర్శి కారం భాస్కర్ అన్నారు. ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన విజయవాడ ధర్నాకు ఆశాలను వెళ్ళనీయకుండా ఎక్కడకక్కడ గృహ నిర్బంధం,మార్గం మధ్యలో అడ్డుకోవడం ప్రభుత్వ దుర్మార్గపు చర్యని అన్నారు. అక్రమ అరెస్టులను ఖండిస్తూ గురువారం పోలవరం ఏటిగట్టు సెంటర్ వద్ద ఆశా కార్యకర్తలు మానవ హారంగా నిరసన చేపట్టారు. అనంతరం సీఐటీయూ జిల్లా నాయకులు సి హెచ్ కుసుమ,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం భాస్కర్ లు మాట్లాడుతూ విజయవాడ ధర్నాకు అనుమతి ఇచ్చి సమస్యలతో బాధపడుతున్న వారిని ధర్నాకు వెళ్లకుండా పోలీసులతో అడ్డుకోవడం ప్రభుత్వానికి సరైంది కాదన్నారు.ఆశాలకు ప్రభుత్వ సెలవులు, క్యాజువల్ లీవ్స్, వేతనంతో కూడిన మెటర్నటి సెలవు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వయోపరిమితి 62కు పెంపు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇన్సూరెన్స్, మట్టిఖర్చులు,కమ్యూనిటీ హెల్త్వర్కర్స్ ని ఆశావర్కర్స్ గామార్పు చేయాలని తదితర ఒప్పందాలను అమలు కోసం ప్రభుత్వం జీవోల విడుదల చేయకపోవడం బాధాకరం అన్నారు.ఆశావర్కర్స్ సమస్యలపై ప్రభుత్వంతో చర్చలు జరిగి ఒప్పందకాపీని విడుదల చేసి సంవత్సరం దాటిందని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 9నెలలు కావస్తున్నా నేటికీ ప్రభుత్వం జీవోలు విడుదల చేయలేదన్నారు. ఆశాలకు పని ఒత్తిడితో అనారోగ్యం పాలౌతున్నప్పటికి సెలవులు ఇవ్వడం లేదని ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఆశా వర్కర్స్ గర్భవతులైతే మేటర్నిటీ సెలవు ఇవ్వడం లేదన్నారు. పిఎంజెజెబివై వర్తింపచేస్తామని ప్రభుత్వం చెప్పినా బీమా కంపెనీలకు ప్రిమియం చెల్లించక పోవడంతో బీమా సౌకర్యానికి నోచుకోలేదుని కార్మికులుగా గుర్తించాలని అనేకఏళ్లుగా పోరాడుతున్న ప్రభుత్వాలు లెక్క చేయటం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు వలే 60 సంవత్సరాలకు రిటైర్మెంట్ చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వయోపరిమితి 62 కి పెంచినా, ఆశాలకు వర్తింప చేస్తామని చెప్పినా అది నేటికీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. రిటైర్మెంట్ సౌకర్యం అమలు జరగలేదని ఆశా వర్కర్స్ చాకిరీని పొగడ్తలతోనే ప్రభుత్వాలు సరిపెడు తున్నాయన్నారు. అరెస్ట్ చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ అధ్యక్షులు పి వెంకటలక్ష్మి, కార్యదర్శి బి నాగలక్ష్మి, జయలక్ష్మి, శ్యామలత, చెల్లారత్నం, వీరమణి, దుర్గా, సునీతా, విజయకుమారి, గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు తామ బాలరాజు,వ్యవసాయ కార్మిక సంఘం మండలకార్యదర్శిఎస్సాయికృష్ణ పలువురు పాల్గొన్నారు...

# కె కోట డిగ్రీ కళాశాలలో"అతిధి ఉపన్యాసం"

ప్రజాభూమి, కామవరపుకోట



స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు సూచనల మేరకు కళాశాల విద్య అకడమిక్ క్యాలెండర్ ప్రకారం నేడు ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు అధ్యక్షతన పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో " మన దేశ రాజకీయాలలో కుల ప్రభావం" అనే అంశం పై అతిధి ఉపన్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జంగారెడ్డిగూడెం సి.ఎస్.టి.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు ఎం శ్రీనివాసరావు కుల వ్యవస్థ పుట్టుపూర్వోత్తరాలకు సంబంధించిన సిద్ధాంతాలను గురించి వివరించడంతో పాటు ప్రస్తుతం మన దేశ రాజకీయాలలో కుల ప్రభావం గురించి క్లుప్తంగా వివరించారు. అనంతరం అధ్యాపకుడు ఎం శ్రీనివాసరావు ని అధ్యాపకులు మరియు విద్యార్థులంతా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు, ఐ క్యూ ఎ సి కో-ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, పి ఏడుకొండలు, ఎం విజయ కృష్ణ ఉమతో పాటు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతి చెందిన విద్యుత్ ఉద్యోగికి కుటుంబానికి 20 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి!

## - భార్యకు విద్యుత్ శాఖలో పర్మినెంట్ ఉద్యోగం కల్పించాలి!

ప్రజా భూమి, కామవరపుకోట

విద్యుత్ శాఖలో షిఫ్ట్ ఆపరేటర్ గా చేస్తున్న గుండు బోయిన జాను కుటుంబాన్ని ప్రభుత్వరంగా ఆదుకోవాలని కెవిపిఎస్ కార్యదర్శి ఏ ఫ్రాంచెస్ డిమాండ్ చేశారు.ఏలూరు జిల్లా కామవరపు కోట మండలం పాత గండిగూడెం గుండుబోయిన జాన్ భార్య స్వాతి ఫిబ్రవరి ఒకటో తారీఖున మృతుడు జాన్ స్వాతికి పెళ్లయింది. కార్యదర్శి ఏ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ విద్యుత్ అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల ముక్కుపచ్చలారని షిఫ్ట్ ఆపరేటర్ జాన్ పెళ్లయి నెలరోజులు కాకుండానే మృత్యువుల్లోకి చేరుకున్నరు గుండు పోయిన జాన్ విద్యుత్ షాక్ వల్ల మరణించటం చాలా బాధాకరమని ఇది పూర్తిగా ముమ్మాటికి కరెంట్ అధికారుల నిర్లక్ష్యమని ఏ ఫ్రాన్సిస్ అన్నారు. గుండు పోయిన జాన్ భార్య స్వాతికి ఉద్యోగం ఇవ్వాలని నష్టపరిహారం 20 లక్షల ఇవ్వాలని కెవిపిఎస్ ఏలూరు జిల్లా కార్యదర్శి ఏ ఫ్రాన్సిస్ విద్యుత్ శాఖ తెలుగుదేశం రాష్ట్ర కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్సి తీసుకొని స్థంభమెక్కినాక ఎల్ సి ఆపండి అనే సిగ్నల్ వచ్చేవరకు కరెంట్ ఆన్ చేయటం విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం అని ఏ రకంగా పరీక్షలు చేయకుండా కరెంట్ ఆన్ చేయడం ఎల్సీ తీసుకున్న మనిషి దిగడ లేదని చూసుకోకుండా స్విచ్ ఆన్ చేసి నిండి ప్రాణాన్ని బలి తీసుకున్న విద్యుత్ అధికారులపై చర్య తీసుకోవాలి ఏ ఫ్రాన్సిస్ అన్నారు.

# ప్రభుత్వ నిర్బంధాన్ని ఛేదించిన ఆశాలు:విజయవాడ వెళ్తున్న ఆశ కార్యకర్తల అరెస్టు, విడుదల

**వేతనాలు పెంచేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం - గౌరవ అధ్యక్షురాలు జి.బేబిరాణి**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు చెల్లించాలని, పని భారం తగ్గించాలని కోరుతూ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో చేపట్టిన చలో విజయవాడ ఉద్రిక్తతలకు దారితీసింది. రైళ్ల నుండి, బస్సుల నుండి టికెట్లు కొనుగోలు చేసి వెళు తున్న ఆశా కార్యకర్తలను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకుని నిర్బంధించారు. ఈ నిర్బంధానికి వ్యతిరేకంగా కాకినాడ కలెక్టరేట్ వద్ద ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి.బేబీరాణి, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి మాట్లాడుతూ,ఆశా కార్యకర్తలకు గత ఆరు ఏళ్ల నుండి వేతనాలు పెంచలేదని ఇదే సందర్భంలో నిత్యవసర సరుకుల ధరలు కొన్ని వందల శాతం పెరిగితున్నాయని, చాలీచాలని వేతనాలతో కుటుంబాలతో ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. తక్షణం ధరలకు అనుగుణంగా ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆశా కార్యకర్తల శాంతియుత ఆందోళనలను విచ్ఛిన్నం చేయడానికే చర్చలు జరుపుతున్నట్లు నటిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం అంగీకరించిన మినిట్స్ మేరకు గ్రాడ్యుటీ, మేటర్నిటీ లీవ్, ఉద్యోగ విరమణ కాలపరిమితి జీవోలను తక్షణం విడుదల చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పాప, మణి, సత్యవతి, ధనలక్ష్మి, కృపారాణి, పాపయమ్మ తదితరులు పాల్గొన్నారు

## జగ్గంపేట లో బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనబ్రాంచ్ ప్రారంభం



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట కోడూరి కాంప్లెక్స్‌లో గురువారం బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన బ్రాంచ్ ప్రారంభం చేసారు ఈ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ ఎఫ్ జి ఎం ఓ మనోజ్ కె శ్రీ వాత్సవ బ్రాంచ్ ను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతానికి జగ్గంపేట లో విశాఖపట్నం జోన్ లో ప్రారంభమైన బ్రాంచ్ తో 80 ఉన్నాయి అని ప్రతిరోజు ఒకటి ఓపినింగ్ చేసుకుంటూ వెళుతున్నాము అని డిపాజిట్ పథకాలు, రుణాలు, బీమాపథకాలు, జీవితబీమా, ఆరోగ్య బీమా, వంటివి మా బ్రాంచ్ లో అందుబాటులో వున్నాయి అని ఇంకా మునుముందు మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని మా సేవలను ప్రజలు వినియోగించు కోవాలని అన్నారుఈ కార్యక్రమంలో భాగంగాజనరల్ మేనేజర్ ఎఫ్ జి ఎం ఓహైదరాబాద్ మనోజ్ కే శ్రీ వత్సవవిశాఖపట్నం జోనల్ మేనేజర్ కే శ్రీనివాస్‌బ్రాంచ్ మేనేజర్ సీ డి శంకర్, కొత్త భైరవకృష్ణ, కందుల చిట్టిబాబు, కోడూరి శ్రీనివాస్ చౌదరి, మంద్రు ఎర్రబాబు,పాల్గొన్నారు

## సిరిపురం, ఏలూరు గ్రామాల్లో ప్రత్తిపాడు నియోజకవర్గవైసిపి ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు పర్యటన





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం సిరిపురం, ప్రత్తిపాడు మండలం ఏలూరు గ్రామంలో వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పర్యటించారు. గిరిబాబుకు గ్రామాల్లో ఉన్న వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికారు. సిరిపురం గ్రామంలో తన తండ్రి ముద్రగడ పద్మనాభం గ్రామానికి చేసిన అభివృద్ధిని గిరిబాబుకు గుర్తు చేశారు.గిరిబాబు మాట్లాడుతూ తన తండ్రి నియోజకవర్గానికి అభివృద్ధి చేసినందుకే ప్రజలు మా కుటుంబాన్ని ఆదరిస్తూ మాకు ఏ కష్టం వచ్చినా తోడుగా ఉంటున్నారని ఏ కష్టం వచ్చినా నేను మీకు తోడుగా ఉంటానని కార్యకర్తలకు భరోసా కల్పించారు.

## పిఠాపురం నుండి భారీగా జనసేనలోకి చేరేందుకు సిద్ధపడ్డ వైసిపి నాయకులు

### మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి చేరనున్న వైసీపీ క్యాడర్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

ఇప్పటికే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను కలిసి పార్టీలోకి చేరుతానని కోరిన పెండెం దొరబాబు ను పార్టీలోకి ఆహ్వానించేందుకు జనసేన పార్టీ నుండి గ్రీన్ సిగ్నల్ వచ్చింది.ఈ నేపథ్యంలో పిఠాపురం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైసీపీ క్యాడర్ పార్టీ వీడెందుకు సిద్ధం అయ్యారు. వైసిపి ముఖ్య నాయకులు, పదవులలో ఉన్నవారు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈనెల ఏడవ తేదీన పెండం దొరబాబు తో పాటు జనసేనలోకి చేరడానికి వైసిపి నాయకులు సిద్ధపడుతున్నారు. వైసిపి పార్టీకి రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్న నాయకులు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కాకినాడ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బుర్ర అను బాబు, పిఠాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్తపల్లి పద్మ , పిఠాపురం ఎంపీపీ కన్నా బత్తుల కామేశ్వరరావు, భారీగా కౌన్సిలర్లు, ఎంపిటీసీలు, సర్పంచులు జనసేనలోకి చేరెందుకు ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. పిఠాపురం నుంచి భారీగా వైసిపి క్యాడర్ తో మంగళగిరి జనసేన పార్టీకార్యాలయానికి వెళ్ళనున్న పెండెం దొరబాబు వైసీపీకి చేసి శుక్రవారం పవన్ సమక్షంలో జనసేన తీర్థం పుచ్చుకోనున్న నేతలు తెలిపారు.

## ఉపాధి పనులను పరిశీలించిన నీటి యాజమాన్య సంస్థ

ప్రజాభూమి గండేపల్లి.



గండేపల్లి మండలం కే గోపాలపురం గ్రామపంచాయతీ నందు జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు అడపా వెంకటలక్ష్మి గ్రామంలో చేపడుతున్న ఉపాధి పనులను పరిశీలించి ఉన్నారు. ఈ పరిశీలనలో భాగంగా లబ్ధిదారు పందిరి మంగ వారి పొలంలో చేపడుతున్న ఫారం పాండు పనిని పరిశీలించి లబ్ధిదరునితో గట్టుపై మొక్కలు ,కూర మొక్కలు పెంచకోవాల్సిందిగాను గ్రామంలో మరింత మంది రైతులందరి కిఅధిక మొత్తంలో ఫారం పాండ్లు, ట్రెంచ్ వర్కులు హార్టికల్చర్ వర్కులు ప్రతిపాదించాల్సిందిగా సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో ఏపీఓ ఆర్ గంగాభవాని, ఈసీ పి రమేష్, సాంకేతిక సహాయకులు మోహన్ బాబు ,శ్రీను, క్షేత్ర సహాయకులు లవకుశ పాల్గొన్నారు.

## ఆర్డీవో చొరవతో తాళ్ళూరు, కుమ్మరిలోవ సమస్యలు పరిష్కారం

ప్రజా భూమి తుని



పునరావాస ప్యాకేజ్ కోసం కుమ్మరిలోవ నిర్వాసితుల గగ్గోలు, పంటపొలాలకు వెళ్ళే మార్గం చూపించాలని తాళ్ళూరు రైతాంగం డిమాండ్.పోలవరం ఎడమ కాల్వ పక్కన ఉన్న ఈరెండు గ్రామాలు తుని మండల పరిధిలో ఉన్నాయి.ఈరెండు గ్రామాల ప్రజలు డిమాండ్ల పరిష్కార దిక్సూచిగా నిలిచిన పెద్దాపురం ఆర్డీవో శ్రీ రమణి ఇవాళ వేర్వేరుగా ఆయాగ్రామాల ప్రజలతో సమావేశమైయ్యారు.తహాశీల్దార్ ప్రసాదరావుతో కలిసి రైతులతో సంప్రదింపులు జరిపిన ఆర్డీవో శ్రీ రమణి తాళ్ళూరు గ్రామస్థులు డిమాండ్ మేరకు పోలవరం కాలినడకన,టూవీలర్ మార్గం తాత్కాలికంగా చూపుతామని,అలాగే కాల్వ రెండు వైపులా ఐదు వందల మీటర్ల పొడవున రహదారి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు వంతెన నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడ పంపిస్తామని చెప్పడంతో తాళ్ళూరు సమస్య ఒడ్డెక్కింది.ఇక కుమ్మరిలోవ నిర్వాసితులకు ఆర్థిక ప్యాకేజ్ ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసిన అధికారులు, ఎకరానికి ఐదులక్షల యాభై వేలు ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నామని స్పష్టత ఇచ్చారు.అయితే కోర్టుకు వెళ్ళిన రైతులు కేసును ఉపసంహరించుకోవాలనిసూచించారు.మొత్తమ్మీద ఆర్డీవో శ్రీ రమణి, తహాశీల్దార్ ప్రసాదరావు చాకచక్యంతో రెండు గ్రామాల ప్రజలు సమస్యకు పరిష్కారం లభించింది

## పిఠాపురం ఏరియా డవలప్మెంట్ ఆథారిటీ (పాడా) తాత్కలిక భావన ఆధునికరణ పనులు సకాలంలో పూర్తి చేయాలి.

### కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (పాడా) తాత్కాలిక భావన ఆధునీకరణ పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులు ఆదేశించారు. పిఠాపురం మున్సిపల్ గెస్ట్ హౌస్ లో తాత్కాలికంగా ఏర్పాటు చేస్తున్న పాడా కార్యాలయ పనులను గురువారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. అధికారులతో కలిసి పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఠాపురం పరిధిలోని ప్రాంతాల అభివృద్ధి చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిందన్నారు. పిఠాపురం, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలాల పరిధిలోని గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో అమలు అయ్యేలా ఈ వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. ఇందుకు ప్రత్యేక అధికారులను నియమించిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. పాడా అధికారులు పనుల పర్యవేక్షించేందుకుగాను పిఠాపురంలోని మున్సిపల్ గెస్ట్ హౌస్ లో పాడా కార్యాలయాన్ని తాత్కాలికంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పనులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.

ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట పాడా ఇంచార్జ్ పీడీ ఎన్. శ్రీధర్ బాబు, ఏపీడీ పి. వసంత మాధవి, పిఠాపురం కమిషనర్ కనకారావు ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ దేవస్థానం ఎర్రవరం ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి విధులు కేటాయింపు

### మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి బుజ్జి కి కృతజ్ఞతలు....

### 18 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డును ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రారంభం....

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





ఏలేశ్వరం మండలము ఎర్రవరం గ్రామంలో 18 లక్షలు రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రారంభించారు. ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ చెందిన 15 ఫైనాన్స్ నిధులు 10 లక్షల రూపాయలు ఎర్రవరం ఆంజనేయ స్వామి ప్రాంగణం అభివృద్ధి పనులకు ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి(బుజ్జి ) కేటాయించడంతో , ఆ అభివృద్ధి పనులను శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రముఖ దేవస్థానం ఎర్రవరం ఆంజనేయస్వామి వారి ఆలయం అభివృద్ధికి నిధులు కేటాయించిన మండల పరిషత్ అధ్యక్షుడు బుజ్జి కి కృతజ్ఞతలు తెలిపారు.. ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి పనులు వేగంగా జరగాలని, ఈ ఆలయం మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి, బస్వా ప్రసాద్, మైరాల కనకయ్య , జనసేన నాయకులు పెంటకోట మోహన్, పసల సూర్యనారాయణ, కర్రి సుబ్బారావు, ఏలేశ్వరం వైస్ ఎంపీపీ చిక్కాల రాజ్యలక్ష్మి,చిక్కాల శ్రీనివాసరావు, మరియు ఎన్డీఏ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## ఏలేశ్వరం నగర్ పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

### ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభ శంకుస్థాపనలు... ప్రారంభోత్సవాలు..

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో మరియు ఎలేశ్వరం మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా గురువారం శంకుస్థాపన చేశారు. ఏలేశ్వరం నగర పంచాయతీ లో నాలుగు కోట్ల రూపాయలతో డిగ్రీ కళాశాలలో చేపట్టనున్న అదనపు గదుల నిర్మాణం నకు శంకుస్థాపన చేశారు. నగర పంచాయతీ పరిధిలో మురుగు కాలవల్లో పేరుకుపోయిన చెత్తను, మురుగును తొలగించే కార్యక్రమం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.నగర పంచాయతీ పరిధిలో సిసి రోడ్ల నిర్మాణం కోసం , మరియు నగర పంచాయతీ ప్రధాన రహదారిలో ఎల్ఈడి లైట్స్ ఏర్పాటు కోసం శంకుస్థాపన కార్యక్రమం ను కూడ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మీడియాతో మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి పాలన ఐదేళ్లుగా నియోజవర్గం ఎలాంటి అభివృద్ధికి నోచుకోక అన్ని రంగాలలో వెనకబడిపోయిందని అన్నారు.. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు పెడుతుంది అన్నారు. అభివృద్ధి , సంక్షేమం సమాంతరంగా రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు ..నియోజకవర్గంలో సమస్యలను ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి, నిధులు తీసుకురావడం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నానని ఆమె అన్నారు.. నియోజవర్గ సమస్యలను ముఖ్యమంత్రివర్యులు దృష్టికి తీసుకెళ్లినప్పుడు వారు సానుకూలంగా స్పందించి, వెంటనే సమస్య పరిష్కారానికి సహకరిస్తున్నారు అని అన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం బాధ్యులు వరుపుల తమ్మయ్య బాబు మరియు ఎన్డీఏ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన...ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు






ప్రతిపాడు టిడిపి కార్యాలయం వద్ద ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం లబ్ధిదారులకు ఎమ్మెల్యే సత్య ప్రభ చెక్కులు అందజేశారు. పోస్టల్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఒక్కో లబ్ధిదారునికి రెండు లక్షల రూపాయలు చొప్పున ఇద్దరు లబ్ధిదారుల కుటుంబాలకు ఈ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం వంటి పథకాలు కుటుంబం కష్టకాలంలో ఉండగా అండగా ఉంటాయని , ముందుచూపు గల ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ వంటి పథకాలను వినియోగించుకోవాలని తద్వారా కుటుంబాలకు కష్టకాలంలో ఆసరా కల్పించిన వారు అవుతారు అని అన్నారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి శ్రేణులు మరియు పోస్టల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రైతుల విశిష్ట సంఖ్య నమోదు ప్రక్రియను గ్రామ సహాయకులు సమర్థవంతంగా నిర్వహించాలి

### జగ్గంపేట మండల వ్యవసాయ శాఖ అధికారి రెడ్ల శ్రీరామ్

ప్రజా భూమి జగ్గంపేట



రైతుల విశిష్ట సంఖ్య నమోదు ప్రక్రియను గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు సమర్థవంతంగా నిర్వహించాలని మండల వ్యవసాయ అధికారి రెడ్ల శ్రీరామ్ అన్నారు. జగ్గంపేట గ్రామంలో రైతు సేవా కేంద్రం 2 లో గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులకు చేస్తున్న విశిష్ట నమోదు ప్రక్రియను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో రైతులు వారి భూములకు సంబంధించి వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు. ఇప్పటివరకు జగ్గంపేట మండలంలో సుమారు 8700 వందల మంది రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, మిగిలిన రైతులు కూడా త్వరితగతిన రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేశారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ డిజిటలైజేషన్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట సంఖ్య అందిస్తుందన్నారు ఇది ఆధార్ తరహాలో నంబర్ ఉంటుందన్నారు.

ఈ సంఖ్యను పొందడం ద్వారా రైతులకు ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి, వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది. ప్రభుత్వం అందించే పథకాలునిరవధికంగా పొందేందుకు ఈసంఖ్య ఉపయోగపడుతుంది. భూ ఆధారిత పథకాలైన1.పీఎం కిసాన్ చెల్లింపులు 2.అన్నదాత సుఖీభవ3.పంటల భీమా 4.పంట రుణాలపై వడ్డీ రాయితీ 5.రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు,6.రాయితీ పై సూక్ష్మ పోషకాలు,7. సూక్ష్మసేద్యం పై రాయితీ,8.పంట రుణాలు9.పెట్టుబడి సాయం......తదితర పథకాలు నేరుగా పొందే వీరు కలుగుతుంది.

గ్రామంలో గల రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి, రైతు గుర్తింపు సంఖ్య పొందవచ్చు.నమోదు విధానం: రైతులు వారి1.ఆధార్ నెంబర్ 2.ఆధార్ అనుసంధారిక ఫోన్ నెంబర్ 3.భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ బుక్) తీసుకొని గ్రామంలో రైతు సేవా సిబ్బందిని కలిసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది.

## పట్టాలు మంజూరు కోసం-ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం వినతి

ప్రజాభూమి, గోకవరం



గత 20 సంవత్సరాలుగా గోకవరం మండలం శివరాం పట్నం గ్రామంలో (సుమారు 36 ఎకరాలు) భూమి లేని నిరుపేదలు సాగు చేసుకుంటున్నారు. ఆ భూములకు పట్టాలు మంజూరు చేయాలని గురువారం నాడు గోకవరం మండలం తహసిల్దార్ వారికి ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా బృందం సాగుదారుల పేర్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు తహసిల్దార్ తో మాట్లాడుతూ ఈ భూమి కోసం గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అనేక ర్యాలీలు, రాస్తారోకోలు, నిరసనలు నిర్వహించడం జరిగింది. అదే క్రమంలో అక్రమ కేసులు, నిర్బంధాలు భరించడం కూడా జరిగిందని వారు తెలిపారు. అయినా గాని ఎన్ని ప్రభుత్వాలు మారిన సాగు చేసుకుంటున్నా నిరుపేదలకు పట్టాలు మంజూరు చేయడం లేదని వారు తెలిపారు. సాగుదారులకి పట్టాలు మంజూరు చేసినట్లయితే వారు ఆర్థికంగా బలపడడానికి తోడ్పడినట్లు ఉంటుందని వారు వివరించారు. తహసిల్దార్ వారు స్పందించి దీనిపై సమగ్ర విచారణ చేపట్టి, త్వరలోనే వివరణ ఇస్తామని, సానుకూలంగా స్పందిం చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే. సతీష్, నాయకులు కర్ణాకుల రామలింగేశ్వర రావు, దేసెట్టి సురేష్, జాన్, అర్జున్ పాల్గొన్నారు.

## ఆరుగురు మద్యం విక్రేతలు అరెస్ట్ -కర్ణాటక మద్యం స్వాధీనం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గత రెండు రోజులుగా ఆకస్మిక దాడులు నిర్వహించి ఆరుగురు మద్యం విక్రేతలను అరెస్టు చేసి వారి నుండి కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. హిందూపురం మండల పరిధిలో రెండు రోజుల గాను కర్ణాటక రాష్ట్ర అక్రమ మద్యం గురించి దాడులు నిర్వహించినట్టు తెలిపారు. ఇందులో భాగంగా మున్సిపల్ పరిధిలోని కొల్లకుంటకు చెందిన వెంకటేష్, కొడిగెనహళ్లికి చెందిన కురుబ గిరీష్ కుమార్ ను, గోళ్లాపురంకు చెందిన యం. జయలక్ష్మి ని, మేళాపురం క్రాస్, సదాశివ నగర్ లకు చెందిన లత, లక్ష్మి, భూపతి ఆరుగురు ముద్దాయిలను అరెస్టు చేసి వారి నుండి ఐదు బాక్సుల హయవార్డ్స్ విస్కీ, ఒరిజినల్ ఛాయిస్ విస్కీ మొత్తం 418 టెట్రాప్యాకెట్స్ (37.62 లీటర్లు) కర్ణాటక రాష్ట్ర మద్యం రవాణా చేస్తుండగా సదరు మద్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో మొబైల్ స్క్వాడ్ సీఐ గురునాథ్ రెడ్డి, ఎస్ఐ లు పృథ్వీ రాజ్, ఫరూక్, హెడ్ కానిస్టేబుళ్లు నరసింహ, సతీష్, వెంకటేష్, కానిస్టేబుళ్లు ఆంజనేయులు, సురేష్, సుధాకరెడ్డి, శివ కుమార్, రవీంద్ర, కుమార్, రంగధామ, ఉస్మాన్, విశాలాక్షి తదితరులు పాల్గొన్నట్లు సీఐ వివరించారు.

## దంత సంరక్షణపై జాగ్రత్త వహించాలి

### -ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ప్రతినిధులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



దంత సంరక్షణ పై ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. అంతర్జాతీయ దంతవైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం భారత దంత వైదుల సంఘం (ఐడిఏ) ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్ర మాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐడిఏ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు డాక్టర్ భూపాళం విజయబాబు మాట్లాడుతూ, నోటి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి, వ్యాధులను నివారించడానికి, లక్షలాది మంది జీవన నాణ్యతను మెరుగుపరచడానికి భారత దంత విభాగం పనిచేస్తుందన్నారు. అవిశ్రాంతంగా పనిచేసే ప్రపంచవ్యాప్తంగా ఉన్న దంతవైద్యుల అంకితభావం, నైపుణ్యం ఈ ప్రత్యేక దినోత్సవం గుర్తిస్తుంది. దంతవైద్యులు ప్రజారోగ్యాన్ని కాపాడుకోవడంలో కీలక పాత్ర పోషిస్తారని, తరచుగా వారి వృత్తిపరమైన విధులకు మించి అవసరమైన వారికి విద్య, మద్దతు, సంరక్షణ అందించడంలో పాల్గొంటారని తెలిపారు. ఇందులో భాగంగా వివిధ పాఠశాలల్లో డాక్టర్ సురేఖా దేవి, డాక్టర్ భారతిల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సులను నిర్వహించి ఉచిత దంత పరీక్షలు, సంప్రదింపులు, నోటి ఆరోగ్య అవగాహన ప్రచారాలు చేపట్టడం జరిగిందన్నారు. సాంకేతికతను అభివృద్ధి చేయడం నుండి నోటి ఆరోగ్య సంరక్షణలో అసమానతలను పరిష్కరించడం వరకు దంతవైద్యులు ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాలలో సరస్వతి ,వివేకనంద విగ్రహాల ప్రతిష్ట

### -విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి

### -మండల కన్వీనర్ పంపుకొండప్ప

ప్రజాభూమి, రాప్తాడు



విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి బాగా చదువుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని మండల కన్వీనర్ పంపు కొండప్ప అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా పాఠశాలలో సరస్వతి ,వివేకనంద విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాన్ని హెడ్మాస్టర్ సాంబశివుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా మండల కన్వీనర్ పంపు కొండప్ప , సర్పంచ్ తిరుపాల్ ,విగ్రహ దాతలు పామెల్ల ఇంద్ర ,పామెల్ల కొండప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాలను ప్రతిష్టించారు . అనంతరం మండల కన్వీనర్ మాట్లా డుతూ పాఠశాల అభివృద్ధికి ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో స్థానిక తెదేపా నాయకులు, స్థానికులు ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి విరాళాలు అందించారని ఎమ్మెల్యే పరిటాల సునీత సొంత నిధులతో స్టేజి నిర్మించారు అదేవిధంగా గ్రామానికి చెందిన సోదరులు ఇంద్ర, కొండ ప్పలు 50,000 విలువచేసే సరస్వతి , వివేకానందల విగ్రహాలు అందించారని తెలిపారు ప్రతి ఒక్కరు పాఠశాల అభివృద్ధికి దోహదపడాలని సూచించారు. విద్యార్థులు కూడా విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మల్లికార్జున, పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మీదేవి, మాజీ ప్రధానోపా ధ్యాయుడు నరసిం హులు ,పి ఈ డి కేశవమూర్తి, ఆదినారాయణ, రవి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

### వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

ప్రజాభూమి, అనంతపురం



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అనంతపురం నగరంలోని కలెక్టరేట్ దగ్గర ఉన్న బాలసదన్ నుంచి ఈనెల 8వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన నగరంలోని జేఎన్టీయూ ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకుని కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను వ్యక్తిగతంగా ఆహ్వానించాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐసిడిఎస్, మెప్మా, డిఆర్డీఏ, సెర్ప్, పోలీస్, సమగ్ర శిక్ష, తదితర శాఖల పరిధిలో మహిళలకు అందిస్తున్న లక్ పతి దీదీ, లైవ్లీ హుడ్ యూనిట్లు, బ్యాంక్ లింకేజీ, ఉన్నతి, పీఎంఈజిపి, పీఎం విశ్వకర్మ కింద యూనిట్లు, రుణాల మంజూరు, గ్రౌండింగ్ చేయడం, మెప్మా, ప్రేరణ సఖీ, శక్తి యాప్, అనంత ఆత్మరక్షణ, 112 కాల్ సెంటర్, తదితర అన్ని రకాల స్టాల్స్ ఏర్పాటు చేపట్టాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లాలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటుండగా, సీఎం కార్యక్రమాన్ని లైవ్ స్ట్రీమింగ్ పెట్టాలని, ఇందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ ఏ.మాలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, ఐసిడిఎస్ పిడి బిఎన్.శ్రీదేవి, ఎల్డిఎం నర్సింహారావు, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, మెప్మా పిడి విశ్వజ్యోతి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మురికి కాలువల పరిశుభ్రత కు ప్రత్యేక చర్యలు-నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

### మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లోనూ మురికి కాలవల పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ సంబంధిత అధికారులు ఆదేశించారు. శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం పట్టణం లో పేరుకుపోయిన చెత్తాచెదారం, మురికి కాలువలు పరిశుభ్రం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గురువారం వార్డు పర్యటనలో భాగంగా బెంగళూరు రోడ్డు, సత్యనారాయణ పేట, బోయపేట ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లోనూ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి వార్డులో వారానికి ఒక్కసారి పెద్ద ఎత్తున గ్యాంగ్ వరకు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా పలు ప్రాంతాల్లో జరుగుతున్న గ్యాంగ్ వర్క్ పనులను పరిశీలించారు. పేరుకు పోయిన కాలువలను పరిశుభ్రపరిచి ప్రజా ఆరోగ్యాన్ని పరిరక్షించే విధంగా అధికారులు వార్డుల్లో పని చేయాలని సూచించారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎవరు నిర్లక్ష్యంగా వహించిన ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్ పెక్టర్ లు, మున్సిపల్ కౌన్సిలర్లు అయూబ్, సతీష్ కుమార్, నాయకులు అమర్నాథ్, దుర్గా నవీన్, మోద శివకుమార్, ఆంజనేయులు,అన్వర్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి (బోయ)లను ఎస్టీ జాబితాలో చేర్చండి అసెంబ్లీలో ప్రస్తావించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.

ప్రజాభూమి ప్రతినిధి, పుట్టపర్తి :



రాయలసీమలో కనీసం జీవనం గడవడానికి ఇబ్బంది పడుతూ అత్యంత వెనుకబడిన వాల్మీకి (బోయ) కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. శాసనసభ సమావేశాల సందర్భంగా గురువారం అసెంబ్లీలో జరిగిన జీరో అవర్ లో వాల్మీకి వెనుకబాటుతనంపై ప్రస్తావిస్తూ వారిని ఎస్టీ జాబితాలోకి కేంద్ర ప్రభుత్వం చెర్చేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా సభ ద్వారా విన్నవించారు. రాష్ట్రంలో ఉన్న వాల్మీకి బోయ కుటుంబాల వారు రాయలసీమ ప్రాంతంలో నిరుద్యోగపరంగా మరియు అన్ని రంగాల్లో ఎంతో వెనుకబడి ఉన్నారని అలాంటివారు చాలామంది ఇతర ప్రాంతాలకు ఉపాధి కోసం వలసలు వెళ్లారని ఎమ్మెల్యే సభ దృష్టికి తీసుకొచ్చారు కనీసం వీరిని ఎస్టీ జాబితాలోకి చేరిస్తే వారి జీవన ప్రమాణాలు ఆర్థిక స్థితిగతులు మెరుగవుతాయని తెలిపారు రాష్ట్రంలో తూర్పు పశ్చిమ శ్రీకాకుళం విజయనగరం ప్రాంతాల్లో ఉన్న వాల్మీకులు ఎస్టీ జాబితాలో ఉన్నారని రాయలసీమలో ఉన్న వాల్మీకి బోయ కుటుంబాలు బీసీ జాబితాలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి వెల్లడించారు. అదేవిధంగా పక్కన ఉన్న కర్ణాటకలో వాల్మీకులు (బోయ) ఎస్టి జాబితాలో ఉన్నారని తెలిపారు. 2014 టిడిపి అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని ఆలోచనతో సత్యపాల్ కమిటీ వేశారని తెలిపారు అంతేకాకుండా వాల్మీకి బోయ కులస్తులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసి అప్పటి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కోసం పంపారని అది ఇప్పటివరకు నెరవేరలేదని ఎమ్మెల్యే సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం కేంద్రంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉందని ఇప్పటికైనా వాల్మీకి బోయ కులస్తులను ఎస్టీ జాబితాలోకి చేర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సభ ద్వారా కోరారు.

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అడిగిన ప్రశ్నకు రాష్ట్ర మంత్రి అచ్చెం నాయుడు సమాధానం ఇస్తూ, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వాల్మీకి బోయ కులస్తులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని అంశం చాలా మంచి విషయాన్ని అడిగారని మంత్రి అభినందించారు . ఇది గత టిడిపి హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపి అప్పటి మంత్రి కాల్వ శ్రీనివాసులు ఢిల్లీలో ఈ విషయంపై అప్పటి కేంద్ర మంత్రులతో తీవ్ర ప్రయత్నాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు . టిడిపి ఓడిపోయి వైసిపి అధికారంలోకి రావడంతో అది మరుగున పడింది అన్నారు. ప్రస్తుతం ఈ కూటమి ప్రభుత్వం ఆ కులాన్ని ఎస్టీ జాబితాలోకి చేర్చాలని ఎన్డీఏ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి వారి చిరకాల కోరిక నెరవేరేలా చర్యలు తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు.

## వివిధ సమస్యలపై తరలివచ్చిన అర్జీదారులు

### వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ

ప్రజాభూమి ప్రతినిధి, పుట్టపర్తి/మంగళగిరి:



తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన వినతుల స్వీకరణ కార్యక్రమానికి తరలి వచ్చారు. వారి నుండి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణలు అర్జీలు స్వీకరించి వెను వెంటనే అధికారులతో ఫోన్లలో మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

- ఏలూరు జిల్లా వెంకటాపురం గ్రామానికి చెందిన వనమాడి ఫణికుమార్ గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తాను ఆది కవి నన్నయ్య యూనివర్సిటీలో 2020-2024 మధ్య బీటెక్ సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేశానని.. అయితే గత ప్రభుత్వం ఫీజ్ రియంబర్స్ మెంట్ సక్రమంగా చెల్లించకపోవడంతో తన సర్టిఫికెట్లు ఇవ్వలేదని.. దాంతో తాను M. Tech సీటు కోల్పోవాల్సి వచ్చిందని.. దయ చేసి తన సర్టిఫికేట్లు ఇప్పించాలని అభ్యర్థించాడు.
- ప్రకాశం జిల్లా గిద్దలూరు డివిజన్ పరిధిలో కొన్ని సంవత్సరాలుగా తాము వెదురు బొంగుల ఫిల్లింగ్ టెండర్ తీసుకొని స్థానిక ప్రజలకు ఉపాధి కల్పిస్తున్నామని.. కాని ప్రస్తుతం అటవీ శాఖ అధికారులు ఇంకా టెండర్ ఇవ్వలేదని.. విలైనంత త్వరగా టెండర్ ఇచ్చేలా చూస్తే దాదాపు 1000 మందికి పైగా ఉపాధి దొరుకుతుందని.. గిద్దలూరుకు చెందిన పలువురు బ్యాంబూ కాంట్రాక్టర్స్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- ఏలూరు జిల్లా పోలవరం మండలం ఎల్ ఎన్ డీ పేటకు చెందిన పలువురు రైతులు నేడు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. పోలవరం ప్రాజెక్ట్ భూ సేకరణలో భాగంగా గతంలో సర్వే చేసి ఒక సారి భూమికి హద్దులు ఏర్పాటు చేశాక మళ్లీ అధికారులు ఇటీవల వచ్చి భూ సేకరణ పేరుతో పేద రైతులు ఎప్పటి నుండో సాగు చేసుకుంటున్న భూములను తీసుకునేందకు యత్నిస్తున్నారని.. దీంతో రైతులు నష్టపోతారని.. దయ చేసి దీన్ని పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని గూడవల్లి సుబ్బారావు తదితరులు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- కృష్ణా జిల్లా గన్నవరానికి చెందిన డి. జయసుధ విజ్ఞప్తి చేస్తూ.. తాను APVVP (DSH) నందు 2018 నుండి ఉండటం వలన క్రమబద్ధీకరణలో తనకు అన్యాయం జరిగిందని.. తనను తన మాతృ సంస్థ డైరెక్టరేట్ ఆఫ్ హెల్త్ కు పంపి రెగ్యులర్ చేయాలని ఆమె గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- పల్నాడు జిల్లా గురజాల మండలం పులిపాడు గ్రామానికి చెందిన యాగంటి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేస్తూ.. తాను ఎన్టీఆర్ జిల్లా నందిగామలో అచ్చి నరసింహారావు అనే వ్యక్తి వద్ద ఇల్లు కొనుగోలు చేసి రిజిస్ట్రర్ చేయించు కున్నానని... అయితే ఇల్లు ఖాళీ చేసేందుకు నరసింహారావు ఐదు నెలలు గడువు కోరాడని.. కాని పది నెలలు అయినా ఇల్లు ఖాళీ చేయలేదని.. దీనిపై వెళ్లి అడిగితే ఖాళీ చేయము దిక్కున్న చోటకు వెళ్లి చెప్పుకోండని బెదిరిస్తున్నాడని.. వారిని ఇల్లు ఖాళీ చేయించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోండి -డి.సి.హెచ్. ను కోరిన బాధితులు

### -సమగ్ర నివేదికను డైరెక్టర్ కు అందిస్తాం

### -విచారణ అనంతరం డి.సి. హెచ్. తిపేంద్ర నాయక్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వైద్య సేవలను అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులపై కఠిన చర్యలు తీసుకొని, తమ బిడ్డకు జరిగిన అన్యాయం ఇతరులకు ఎవరికి జరగకుండా చూడాలని బాధితులు వైద్య విధాన పరిషత్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల కోఆర్డినేటర్ డాక్టర్ తిపేంద్ర నాయక్ ను కోరారు. ఇటీవల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింత ప్రీతి మృతి చెందిన సంఘటనపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వైద్య విధాన పరిషత్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల కోఆర్డినేటర్ తిప్పేంద్ర నాయక్ గురువారం జిల్లా ప్రభుత్వాసుపత్రి మెడికల్ సూపరింటెడెంటెంట్ కార్యాలయంలో బాధితులు, ఆ సమయంలో వైద్య సేవలు అందించిన వైద్య ఆరోగ్య సిబ్బందితో విడివిడిగా విచారణ చేపట్టారు. తొలుత మృతి చెందిన బాలింత ప్రీతి భర్త హరి తో విచారణ చేశారు. ఈ సందర్భంగా హరి ఈనెల 1వ తేదీన తన భార్యకు వైద్యురాలు సిజేరియన్ చేసి మగ బిడ్డను బయటకు తీయడం జరిగిందన్నారు. ఆ సమయంలో గర్భసంచికి కుట్లు సక్రమంగా వేయకపోవడం వల్ల ఆపరేషన్ చేసిన గంటకి అధిక రక్తస్రావం కావడంతో 9 పాయింట్లు ఉన్న రక్తం 3. 5 కు పడిపోయిందన్నారు. ఆ సమయంలో వైద్యురాలిని వైద్య సేవలు అందించాలని కోరినప్పటికీ సకాలంలో ఆసుపత్రికి వచ్చి వైద్య సేవలు అందించలేదన్నారు. చివరకు అక్కడ ఉన్న సిబ్బందిని కాళ్లు పట్టుకొని వేడుకుంటే వైద్యులు ఆసుపత్రికి రావడం జరిగిందని తెలిపారు. కనీసం తన భార్యను చూడకుండానే రెఫర్ రాయడంతో షాక్ కు గురై డిఐసి లోకి వెళ్లిందని, ప్లేట్ లెట్స్ కౌంట్ పడిపోయాయని, వెంటనే అనంతపురం వెళ్లాలని సూచించారని, తాము కూడా వెంటనే ప్రైవేట్ అంబులెన్స్ లో అనంతపురం సర్వజన ఆసుపత్రికి వెళ్లడం జరిగిందని తెలిపారు. అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించి అసలు ఆపరేషన్ ఎందుకు చేశారు, గర్భసంచికి కుట్లు సక్రమంగా వేయక ఈ విధంగా జరిగిందని పేర్కొన్నారు. తన భార్య చావుకు హిందూపురంలో వైద్యులే కారణమని డి.సి.హెచ్. తో మొరపెట్టుకున్నారు. ఇక్కడి రోగులను కొందరు వైద్యులు సొంత ఆసుపత్రులకు తరలించుకోవడానికి కోసమే పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చేసే సేవల కన్నా వారి సొంత ఆసుపత్రిలో చేసే సేవలే ఇక్కడి వైద్యులకు ముఖ్యమన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేసి న్యాయం చేయాలని డిసిహెచ్ ను కోరి, ఆయనకు బాధితులు వినతిని అందించారు. దీనిపై ఆయన మాట్లాడుతూ, ప్రీతి మృతి చెందిన విషయంపై సమగ్రంగా విచారణ చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆమెకు చేసిన వైద్య సేవలపై సమగ్ర వివరాలు తెలుసుకోవడం జరిగిందని, అనంతపురం సర్వజన ఆసుపత్రిలో ఆమెకు ఇచ్చిన వైద్య సేవల గురించి నివేదికను తెప్పించుకుని పరిశీలన చేసి, సమగ్ర నివేదికను వైద్య విధాన పరిషత్ డైరెక్టర్ కు పంపడం జరుగుతుందన్నారు. ఇది ప్రాథమిక విచారణ మాత్రమేనని, రాష్ట్రస్థాయి అధికారులు దీనిపై విచారణ చేయడం జరుగుతుందన్నారు. వీరితో పాటు జిల్లా కలెక్టర్ సైతం ఈ విషయంలో విచారణ చేస్తారని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులతో పాటు వైద్య ఆరోగ్య సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంటెంట్ డాక్టర్ లింగన్న పాల్గొన్నారు.

## ఉరవకొండ, వజ్రకరూరు, పలు వివాహ వేడుకల్లో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

ప్రజాభూమి బ్యూరో, అనంతపురం



గురువారం అనంతపురం పార్లమెంట్ పరిధిలోని ఉరవకొండ నియోజక వర్గంలో వజ్రకరూర్ మండలం గడేహొతూరు గ్రామం లో సూర్య ప్రతాప్, మధుర మీనాక్షి, వివాహ వేడుక, వజ్రకరూర్ మండలం చాబాల గ్రామంలో భరత్, శృతి వివాహ మహోత్సవం, ఉరవకొండ పట్టణం తొగట వీర క్షత్రియ కళ్యాణ మండపం లో సామ్రాట్, గీత వివాహ వేడుకల్లో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో ఉరవకొండ మాజీ ఎంపిపి శ్రీమతి సుంక రత్నమ్మ, విడపనకల్లు మాజీ ఎంపిపి ప్రతాప్ నాయుడు పాల్గొన్నారు. నూతన వధూవరులు కలకాలం సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, వారికి శుభాశీస్సులు అందించారు.



# వినాయక ఆలయం పునఃనిర్మాణానికి శంకుస్థాపన చేసిన కంబాల

## ఆలయ నిర్మాణానికి తొలి విడతగా లక్ష రూపాయలు విరాళం




ప్రజాభూమి గోకవరం

గోకవరం మండలం తంటికొండ గ్రామం కమ్మరిపేటలోని శ్రీ సిద్ధి వినాయక ఆలయ పున:నిర్మాణానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గురువారం శంకుస్థాపన చేశారు. తొలిత అయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి పూలమాలతో సత్కరించారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీ సిద్ధి వినాయక ఆలయ పున:నిర్మాణానికి 2,50,000 రూపాయలు వరకు ఖర్చవుతుందని, మొదటి విడతగా లక్ష రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. తంటికొండ గ్రామంలో దళితుల ఆడపడుచు గొంతేలమ్మ ఆలయాన్ని నిర్మిస్తున్నామన్నారు. అలాగే సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రంపచోడవరం, జగ్గంపేట, రాజానగరం మూడు నియోజకవర్గాల్లో ప్రజలకు సేవ చేస్తున్నానన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలోని పేదలు, వృద్ధులు, వికలాంగులకు ఉచితంగా బియ్యం పంపిణీ చేశారు. అనంతరం సాయిబాబ గుడిని సందర్శించారు. గుడికి గ్యాస్ బండ కావాలి భక్తులు కోరగా అందజేస్తానన్నారు. అలాగే ఈబీసీ కాలనీలో రామాలయాన్ని సందర్శించారు. ఆలయ ఎదర భాగం స్లాబ్ నిర్మాణానికి సహాయం చేయాలని గ్రామస్తులు కోరగా, నిర్మాణానికి సహాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, బత్తుల నానాజీ, దేశాల నరేష్, పశల గణేష్, అడపా సతీష్ ఆలయ కమిటీ సభ్యులు పాతర రాము, బడ్డీకొట్టు ప్రకాశం, మేస్త్రి వీరబాబు, ఎదురుపల్లి సూర్లు, తాటికొండ బాబ్జి, ఆడారి శివ, పంతం పండు, బీరం గణేష్, పోలవరం మణి, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆఫీస్ ఎదుట చలివేంద్రం ప్రారంభం

ప్రజాభూమి అమలాపురం




అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ ఫౌండేషన్ ఆధ్వర్యము లో కేర్ ఆసుపత్రి వారు వంద రోజులు పాటు నర్వహించేందుకు చలివేంద్రం ప్రారంభించారు. ప్రజల దాహర్తిని తిర్చేందుకుఈవిధంగా ప్రజలకు అనుకూలమైనప్రాంతాల లో ప్రారంభి స్తున్నట్టు ఫౌండేషన్ అధ్యక్షులు కొలిశెట్టి తాతాజీ అన్నారు. ఈ చలి వేంద్రాన్ని కేర్ ఆసుపత్రి వైద్యులు కారెంరవితేజ కలెక్టర్ కార్యాలయఎ ఒ కాశి విశ్వేశ్వరరావు ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో లింగోలు పండు కొప్పుల శ్రీను నాగ మానస చేట్ల మంగతాయారు హను మాన్ బుజ్జి చీకట్ల కిరణ్ ఆకుల ఆర్ కెనాయుడు తిక్కిరెడ్డి సురేష్ వానపల్లి కేశవ వాకపల్లి వెంకటేశ్వరరావు డి ఎస్ ఎన్ కుమార్ పాల్గొన్నారు .

# కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధే రాజశేఖర్ విజయం...!

## డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు

ప్రజాభూమి, రామచంద్రపురం.



కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ,గత వైసిపి పాలనలో కుంటుపడిన అభివృద్ధిని గాడిలో పెట్టి రాష్ట్రాన్ని భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే దిశగా కృషి చేస్తున్నట్లు వంటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి అందరి కష్టం ఎమ్మెల్సీ రాజశేఖర్ గెలుపని,ఈ విజయం పట్టభద్రుల విజయం గా మనం భావించవచ్చు అని రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు .ప్రభుత్వం యువతకు బారీగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని త్వరలోనే డీఎస్సీ కూడా ప్రకటిస్తారని విద్య రంగాన్ని లోకేష్ గాడిలో పెడుతున్నారని ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి తెలియజేశారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన రాజశేఖర్ మనందరికీ అందుబాటులో ఉండి మంచి నిర్ణయాలు తీసుకుంటూ మనందరికీ ఉపయోగ పడతారని ఈ సందర్భంగా ఆశాభావం ఆయన వ్యక్తం చేస్తూ రాజశేఖర్ కు ఈస్ప చప్పిడి హార్దిక శుభాభినందనలు తెలియజేశారు.

# ఏలూరు రోడ్డు ప్రమాదంలో పల్లిపాలెం మహిళ మృతి

ప్రజాభూమి కాజులూరు.

కాజులూరు మండలం పల్లి పాలెం గ్రామ శివారు కాలా వారి పేటకు చెందిన జిత్తుగ భవాని (38) ఏలూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందారు. స్థానికులు చెప్పిన వివరాలు ప్రకారం జిత్తుగా అప్పారావు భార్య భవానీలు గత కొంత కాలం క్రితం హైదరాబాదులో జీవనోపాధి కోసం వెళ్లారు. భర్త అప్పారావు సెక్యూరిటీగా పని చేస్తుండగా, భార్య పలువురు ఇంటి వద్ద పనిచేస్తుం దన్నారు. ఈ క్రమంలో బంధువుల వివాహం నిమిత్తం కాకినాడ వస్తుండుగా ఏలూరు వద్ద ఈమె ఎక్కిన ప్రైవేట్ ట్రావెల్ బస్సును లారీ ఢీకొనడంతో భవానితోపాటు నలుగురు మృతి చెందారు. ఈమెకు ఇద్దరు కుమారులుకాగా పెద్ద కుమారుడు ఇంజనీరింగ్ చేస్తుండుగా చిన్న కుమారుడు ఇంటర్మీడియట్ చదువుతున్నాడు.

# ఘనంగా దంత వైద్యుల దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

రమణయ్యపేట లో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ ద0త వైద్యుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ ముఖం నిండుగా ,అందంగా కనిపించాలంటే దంతాల అమరిక సక్రమంగా ఉండాలని అన్నారు. ముఖం అందంగా ఉండి పలువరస సక్రమంగా లేకపోతే ఆత్మ న్యూనత భావానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. దంత శస్త్ర చికిత్స ద్వారా దంతాల అమరికను సరిచేసి ముఖ వర్చస్సును అందంగా తీర్చి దిద్దవచ్చని ఆయన తెలిపారు. అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో దంత వైద్యులు అడ్డాల సత్యనారాయణ ,సువర్ణ రాజు, వల్లీలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ఎస్. శ్రీ నగేష్ ,జీ కృష్ణమోహన్, కుమార్ యాదవ్ ,బుద్ధరాజు సత్యనారాయణ రాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారతకు భద్రతకు అధిక ప్రాధాన్యత: జెసి నిశాంతి

ప్రజాభూమి అమలాపురం



ప్రభుత్వాలు మహిళా భద్రత, సాధికారతకు అత్యంత ప్రాధాన్య మిస్తసందని అంబెద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి అన్నారు. వివిధ పథకాల ఫలాలను స్త్రీ శక్తికి చేరువచేసి, వారిని సమగ్రాభివృద్ధి దిశగా నదీపిం చేలా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ప్రభుత్వ దార్శనికతకు అనుగు ణంగా వివిధ శాఖల సమష్టి భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని ఆమే సూచిం చారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో డిఆర్డిఏ మెప్మా, వైద్య ఆరోగ్యం, స్త్రీ, శిశు సంక్షేమం, పరిశ్రమలు తదితర శాఖల అదికారులతో సమావేశం నిర్వహించారు, శాఖల వారీగా కార్యాచరణను వివరించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తోందని జిల్లా స్థాయి కార్యక్రమం స్థానిక సత్యనారాయణ గార్డెన్స్ నందు నిర్వహిం చనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచే యాల న్నారు. వివిధ శాఖల పరిధిలో మహిళాభి వృద్ధికి అమలవుతున్న పథకాలు, కార్యక్రమాలపై మహిళలను జాగృతం చేసి. వాటిని సద్విని యోగం చేసుకునేలా ముందుకు నడిపించేం దుకు స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు.

### మహిళా శక్తిని, యుక్తిని చాటిచెప్పేలా మహిళా దినోత్సవ వేడుకలు

మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విజయవంతం చేసేం దుకు గ్రామీణాభివృద్ధి మెప్మా, జిల్లా పరిశ్రమల కేంద్రం, మహిళా శిశు సంక్షేమం వివిధ శాఖల అదకారులు మహిళా కేంద్రీకృత కార్యక్రమాల నిర్వహణకు సిద్ధంకావాలన్నారు. మహిళా మణులతో స్ఫూర్తిదాయక ప్రసంగాలు ఏర్పాటు చేయడంతో పాటు వారిని సన్మానిం చాలన్నారు. మహిళా సాధికారతను ప్రతిబిం బించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో సూర్య ఘర్ డ్వాక్రా ఉత్పత్తులు, విశ్వకర్మ యోజన, పోషకాహారం, ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు.మహిళల భద్రత కూడా అత్యంత ప్రాధాన్య త అంశం కాబట్టి ఆదిశగా వినూత్న ఆలోచనలతో కార్యక్ర మాలు అమలుకు చొరవ తీసుకోవాలని పోలీసు అధికా రులకు సూచించారు..మహిళల భద్రతకు వినియోగిస్తున్న ఆధునిక సాంకేతిక పరి జ్ఞానం వంటి వాటిపైనా దృష్టి సారించాలని ప్రత్యేక అవగాహన ర్యాలీల నిర్వహణకూ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆ ర్డిఏ పిడి శివశంకర్ ప్రసాద్, జిల్లా పరిశ్రమల కేంద్రం ఏడి శివరాం ప్రసాద్, ఎల్ డి ఎం కేశవ వర్మ, ఐ సి డి ఎస్, పి డి శాంతి కుమారి ఏపీ ట్రాన్స్కో ఎస్సీ రాజ బాబు పాల్గొన్నారు.

# పారిశుధ్య మనేది ఆరోగ్యం, జీవన ప్రమాణాలకు అత్యంత కీలకం :కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



పారిశుధ్యం అనేది ఆరోగ్య జీవన ప్రమాణాలకు అత్యంత కీలక మైన అంశంగా గుర్తించాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. గురువారం పాశర్లపూడి గ్రామము నందు జాతీయ రహదారి 216 రోడ్డు నిర్మాణంలో సేకరించిన భూములను జిల్లా కలెక్టర్ ఆర్డిఓ కె మాధవిలు తనిఖీ చేశారు భూములు కోల్పోయిన నిర్వాసిత రైతులు ఫిర్యాదుదారులతో భూసేకరణ సమస్యలపై చర్చించారు.అనంతరం పాశర్లపూడి గ్రామపంచా యతీలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం డంపింగ్ యార్డ్ ప్రాంతా లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు గ్రామ పారిశుధ్య మెరుగుదల అభివృద్ధికి సూచికలన్నారు శాస్త్రీయ దృక్పథంతో ఘనవ్యర్థాలను నిర్వహించ డంలో చెత్త నుంచి సంపద తయారీ లో జిల్లాను ఆదర్శ ప్రాయంగా నిలపడానికి పంచాయతీ శాఖ అధి కారులు ప్రత్యేక చొరవ చూపాల న్నారు. తయారీ కేంద్రం పని తీరుపై క్షేత్రస్థాయి పారి శుధ్య సిబ్బందిని వివ రాలు అడిగి తెలుసు కున్నా రు. ప్రభు త్వం వ్యక్తిగత, గ్రామ పరిసరాల పరిశుభ్రతపై దృష్టి కేంద్రీకరిస్తూ అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి అమలు చేస్తుందని గ్రామీణ ప్రాం తాలలో ప్రజలు ఎదు ర్కొంటున్న ప్రధాన సమ స్యలలో అపరిశుభ్రత మూలంగా అనారో గ్యాల బారిన పడకుండా ఎప్ప టికప్పుడు తడి, పొడి ,ప్లాస్టిక్ వ్యర్థాలను ఈ యొక్క కేంద్రాలకు తరలిస్తూ విభ జించి వానపాములతో వర్మీ కంపోస్టును, ప్లాస్టిక్ ను నేరుగా లేదా కరిగించి విక్రయాలు నిర్వహణ కొరకు గ్రామ పంచాయితీలలో సంపద తయారీ కేంద్రాలు నిర్వ హణ ద్వారా గ్రామాలను అత్యంత పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని సూచిం చారు. గ్రామాలకు వెళ్లే రోడ్డు ఇరువైపులా మార్జి న్లలో చెత్తాచెదారాలు వేయ డం ద్వారా ప్రజలు అనా రోగ్యం పాలు కాకుండా నేరుగా డంపింగ్ యార్డ్లకు చెత్తాచెదా రాలను తరలించాలన్నారుఅదనపు ఆదాయాన్ని వర్మి కంపోస్ట్ తయారీ ద్వారా పంచా యతీలు ఆర్జించాలని సూచించారు .గ్రామ పంచాయితీలు అదనపు ఆదాయాన్ని సమకూర్చు కునేందుకు ఇదొక చక్కటి ఆదాయ మార్గమన్నారు వ్యర్థాలను వేరుగా చేసి సేంద్రీయ ఎరువుగా వానపాముల సహకారంతో తయారు చేయడం ద్వారా ఇప్పటికే చాలా పంచాయితీలు ఆర్థిక పరిపుష్టిని సాధిస్తున్నాయ న్నారు .ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె మాధవి జిల్లా పంచాయితీ అధికారి శాంత లక్ష్మి, తాసిల్దార్ సుబ్రహ్మణ్య ఆచారి, పంచాయతీ రెవెన్యూ సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపండి...!కాకినాడ డిఎల్పీఓ అన్నామని.

ప్రజాభూమి,కాజులూరు.





గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక సూపించి తడి ,పొడి ,చెత్త సేకరణలో ప్రతి ఒక్కరు నిబంధన మేరకు విధివిధానాలు పాటించాలని కాకినాడ డీఎల్పిఓ అన్నామని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈమేరకు గురువారం కాజులూరు మండలం గొల్లపాలెం పంచాయతీ కార్యాలయంలో మండల స్థాయి పంచాయతీ కార్యదర్శులకు రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ అన్నామని మాట్లాడుతూ ప్రతిరోజు గ్రామాల్లో ఇంటింటికి తడి పొడి చెత్త సేకరించి ఎస్ డబ్ల్యూ ఎం షెడ్యూల్లో వర్మిని తయారకు ప్రతి ఒక్కరూ విధి విధానాలను పాటించాలన్నారు. అలాగే గ్రామాల్లో ఇంటి పన్నులు వసూలు, నాన్ టాక్స్ వసూళ్లు మార్చి నెలాఖరు నాటికి నూరు శాతం వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఉదయం కాజులూరు మండలం శెలపాక, తణుకు వాడ, శీల, చేదువాడ కాజులూరు తదితర గ్రామాల్లో డీఎల్పిఓ అన్నామని పారిశుధ్య పనులను పరిశీలించి ఆయా చోట్ల పలు సూచనలు చేశారు. ఎస్ డబ్ల్యూ ఎం షెడ్లను సందర్శించి తడి, పొడి చెత్త సేకరణ విదానాన్ని ఆమే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు . అలాగే శెలపాక గ్రామంలో సర్పంచ్ పోతుల గనిరాజు , కార్యదర్శి దంగేటి ప్రతాప్ ,సచివాలయాల సిబ్బంది, క్లాప్ మిత్రలు తదితరులు పాల్గొన్నారు

## అల్లా ఆశీసులు అందరిపై ఉండాలి- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజాభూమి,రాజమహేంద్రవరం :



ఆ అల్లాహ్ ఆశీసులు అందరిపై ఉండాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆకాంక్షించారు. స్థానిక మల్లికార్జున నగర్లోని ఇషా మసీదులో గురువారం రాత్రి జరిగిన ఇఫ్తార్ విందుకు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, కార్యదర్శి కాశి నవీన్ కుమార్, జనసేన పార్టీ రాజమండ్రి ఇంచార్జ్ అత్తి సత్యనారాయణలతో కలిసి హాజరయ్యారు. ఇఫ్తార్ విందు అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదన్నారు. ముస్లిం మైనారిటీలకు తమ కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. దానిలో భాగంగా ఇమామ్ లు, మోజాన్లకు ఇచ్చే గౌరవ వేతనాన్ని తమ కూటమి ప్రభుత్వం పెంచిందన్నారు. త్వరలోనే వక్ఫ్ బోర్డు కమిటీలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ముస్లిం మైనారిటీలు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలపై 11 తేది న ఛలో విజయవాడ

## ఏ ఐ టీ యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ పిలుపు...

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘం కాకినాడ కమిటీ సమావేశం బొబ్బిలి శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం సాయంత్రం కాకినాడలో స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగింది. ఈ సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్చి 11వ తేదీన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మిక, ఉద్యోగులు పర్మినెంట్ ఆప్కాస్, స్పెషల్ శానిటేషన్,టాయిలెట్ వర్కర్స్, ఇంజనీరింగ్ సిబ్బంది, స్కూల్స్ స్వీపర్స్ తదితరులు మార్చి 11వ తేదీన చలో విజయవాడకు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. పర్మినెంట్ ఉద్యోగులకు సరెండర్ లీవ్స్, ఎన్కాస్మెంట్ డి ఎ లు సత్వరమే విడుదల చేయాలని, మృతి చెందిన, రిటైర్మెంట్ అయినా వారి కుటుంబీకులకే పనులు కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగ వలె ఆప్కాస్ కార్మికులకు 62 సంవత్సరాలకు వయసు వయోపరిమితి పెంచాలని, ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఇంజనీరింగ్ సిబ్బందికి గత సమ్మెలో వేతన ఒప్పందాలు అమలు చేయాలని, స్కూల్స్ స్వీపర్ని తక్షణమే పర్మినెంట్ చేసి వారికి జీతాలు పెంపుదల చేయాలని, సమాన పనికి సమాన వేతనం కనీస వేతనాలు 35 రూ పాయలు అమలు చేయాలని, ఆరు నెలలకు ఒకసారి హెల్త్ క్యాంపులు నిర్వహించాలని తదితర డిమాండ్ల సాధనకై విజయవాడలో మహా ధర్నా జరగనున్నదని ఈ ధర్నా జయ ప్రధానికై కార్మికులు తరలి రావాలని ఆయన అన్నారు. ఆప్కాస్ ను రద్దు చేస్తే మున్సిపల్ కార్మికుల జీతభత్యాల చెల్లింపు, పనులు అప్పగింత మున్సిపల్ శాఖకి బాధ్యతలు అప్పగించాలని దీనికి మున్సిపల్ శాఖ మంత్రి బాధ్యత వహించాలని ఆయన అన్నారు. మున్సిపల్ శాఖకు బాధ్యతలు అప్పగించకుండా బడా ప్రైవేట్ వ్యక్తులకు వారి ప్రైవేట్ ఏజెన్సీలకు కట్టబెట్టాలని చూస్తే ఏఐటీయూసీ అనుబంధ సంఘం మున్సిపల్ కార్మికులు ఆధ్వర్యంలో ఉవ్వెత్తున ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని ప్రసాద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి తుపాకుల లక్ష్మీనారాయణ, బంగారు రాజేష్, మంగళగిరి ఎల్లారావు, సింగంపల్లి రమణ, కౌలు శ్రీను, నక్క లక్ష్మణ్, కటారిసత్యనారాయణ, దుర్గ,బండి అప్పన్న, సింగంపల్లి శ్రీనివాస్, ముత్యాల సత్యనారాయణ, నిమ్మకాయలు విక్కీ తదితరులు పాల్గొన్నారు.

## మహిళాదినోత్సవాన్నిపురస్కరించుకొని అంగన్వాడిల ఘన సన్మానం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఈ నెల 8వ తేదీన జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, అంగన్వాడీలు తమ సెక్టార్ ఏరియాలో వ్యాపార రంగంలో రాణిస్తున్న మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మహిళా శక్తిని గౌరవిస్తూ, వివిధ రంగాల్లో విజయాన్ని సాధించిన మహిళలను ఆదర్శంగా చూపారు.సన్మాన కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సమాజ సేవకులు, మహిళల ఆర్థిక స్వావలంబనపై. అవగాహన. పెంచేలాప్రోత్సహించారు. "మహిళలు స్వతంత్రంగా ఆలోచించి, తమ లక్ష్యాలను సాధించేందుకు ఎవరినీ ఆధారపడకుండా ముందుకు సాగాలి" అని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సన్మానిత మహిళలు తమ అనుభవాలను పంచుకుని, సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు తమ సూచనలను వెల్లడించారు. "మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళితే, ఏ రంగంలోనైనా రాణించగలరు" అని వారు తెలిపారు.ఈ కార్యక్రమం స్థానికంగా మహిళల్లో స్వయం సమృద్ధిస్పూర్తినిపెంపొందించేందుకు సహాయపడిందని నిర్వాహకులు తెలిపారు.

## మార్కాపురం జిల్లాగా ప్రకటించాలి

### కంభం వెంకట రమణారావు జిల్లా పోరాట కమిటీ వైస్ చైర్మన్

ప్రజాభూమి మార్కాపురం



నారా చంద్రబాబు నాయుడు విన్నపం గతంలో మార్కాపూర్ జిల్లా కొరకు మార్కాపూర్ జిల్లా పోరాట కమిటీ తరఫున అనేక నిరసనలు పోరాటాలు చేయడం జరిగింది. గత ప్రభుత్వ హయాంలోమమ్మల్ని మా సభ్యుల్ని అనేక కేసులు పెట్టి వేధించడం జరిగింది. మా పోరాటాలను నీరుగారిచే విధంగా ప్రయత్నించడం జరిగింది. ఆ క్రమంలో మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మిమ్మల్ని తాడేపల్లి టిడిపి కేంద్ర కార్యాలయంలో గౌరవనీయులు చంద్రబాబు నాయుడు ని కలసి మా ప్రాంతం యొక్క సమస్యలను వివరించి మార్కాపురం జిల్లాను చేయాలన విన్నవించుకోవడం జరిగింది. మా విన్నపాన్ని మన్నించి మీరు సానుకూలంగా స్పందించడం జరిగింది. మేము అధికారంలోకొస్తే మార్కాపురం జిల్లా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. తర్వాత మార్కాపురం ఎన్నికల సభలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే మార్కాపురం జిల్లా చేస్తానని తెలియజేయడం జరిగింది, ఈనెల 8వ తేదీన జాతీయ మహిళా దినోత్సవంసందర్భంగామార్కాపురం పట్టణానికి విచ్చేస్తున్నారు కావున ఆ సందర్భంలో మార్కాపురం జిల్లా పై స్పష్టమైన ప్రకటన ఇస్తారని ఆశిస్తూ, పశ్చిమ ప్రాంత ప్రజల కోరికలు నెరవేరుస్తారని ప్రగాఢ విశ్వాసం

## పొలాల్లో చెలరేగుతున్న మంటలు..లక్షల మేర రైతులకు నష్టం

### కాలిపోయిన మోటార్లు, పానెల్ బోర్డులు, విద్యుత్ వైర్లు దగ్ధం

ప్రజాభూమి మార్కాపురం



తర్లుపాడు. మండల కేంద్రమైన తర్లుపాడు ఈత చెట్లు వారి సమీపంలోని పొలాల్లో గురువారం వ్యాపించిన మంటలు చెలరేగాయి. దాదాపు 30 ఎకరాల్లో కోసి కప్పులు వేసిన కందికర్ర దగ్ధమైంది. మూడు మోటార్లు, నీటి పైపులు, విద్యుత్ వైర్లు అగ్నికి ఆహుతయ్యాయి. 40 50 ఎకరాల్లో బీడ్లలోని ఎండుగడ్డి దగ్ధమైంది. గొర్రెలు, మేకలు, పశువులు మేపుకునే గడ్డి దగ్ధమవడంతో పశు కాపరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు చేతికింది వచ్చిన కంది పంట, పొలం సాగు చేసుకునే నీటి మోటార్లు, పైపులు, విద్యుత్ వైర్ మంటలకు ఆహుతి కావడంతో, లక్షలు నష్టం వస్తుందని రైతులు లబోదిబోమంటున్నారు. రైతులు సంబంధిత ఫైర్ స్టేషన్ కి ఫోన్ చేసినప్పటికీ, ఫైర్ ఇంజన్ ఆలస్యంగా రావడంతో మంటలు చుట్టూ పంట పొలాల్లో వ్యాప్తి చెందుతున్నాయి. ప్రస్తుతం ఫైర్ ఇంజన్ సిబ్బంది మంటలను అదుపు చేసే క్రమంలో ఉన్నారు. ఇంకా కొంతమేర పంట పొలాలు దగ్ధమే అవకాశం ఉంది.

## రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకం ప్రారంభం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు నగదు రహిత చికిత్సను అందించేందుకు ప్రత్యేక పథకాన్ని కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గట్కరి ప్రకటించారని బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ పివి కృష్ణారావుఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద ఎవరైనా రోడ్డు ప్రమాదంలో గాయపడితే చికిత్సకు అయ్యే ఖర్చులు గరిష్టంగా రూ 1.50 లక్షలు ప్రభుత్వమే భరిస్తుంది. ప్రస్తుతం పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న ఈ పథకాన్ని 2025 మార్చి నాటికి. దేశవ్యాప్తంగా.విస్తరించనున్నారు.హిట్ అండ్ రన్ కేసుల్లో చనిపోయే వారి కుటుంబాలకు 2 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియాను అందిస్తారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్యం కోసం ఆసుపత్రులకు తరలించే గుడ్ సమ్మరిటన్ల రివార్డు మొత్తాన్ని 5 వేల రూపాయల నుంచి 25 వేలకు పెంచుతున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా హైవేల శాఖ మంత్రి నితిన్ గట్కరి తెలిపి నట్లు పి.వి కృష్ణారావు తెలిపారు

### లుంజల వారి నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న రాజకీయ ప్రముఖులు..

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపూర్ పట్టణంలోని స్థానిక ఎన్ ఎస్ నగర్ లోని మాజీ ఎంపీపీ మాలకొండయ్య హేమలతల నూతన గృహప్రవేశ కార్యక్రమం గురువారం న అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యేలు కుందూరు కొండారెడ్డి,జంకె వెంకటరెడ్డి, అన్నా రాంబాబు లు పాల్గొని రిబ్బన్ కట్ చేసి నూతన గృహప్రవేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన గృహంలో ఎటువంటి ఆటంకాలు లేకుండా జీవితం సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. అనంతరం మాల కొండయ్య దంపతులు కేపీ కొండారెడ్డి,జంకె వెంకటరెడ్డి,అన్నా రాంబాబులను దృశ్యాలవులతో ఘనంగా సన్మానించారు.ఈ గృహప్రవేశ కార్యక్రమంలో రాజకీయ నాయకులు,బంధువులు సన్నిహితులు,స్నేహితులు పాల్గొన్నారు..



## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం:ముఖ్యఅతిథిగా పులివర్తి సుధా రెడ్డి

ప్రజాభూమి, రామచంద్రపురం






రామచంద్రాపురం మండలం పరిధిలోని సొరకాయపాళ్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బెంచీలు వితరణ మరియు పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి పులివర్తి సుధా రెడ్డి .పాఠశాలకు విచ్చేసిన పులివర్తి సుధా రెడ్డికి ఘన స్వాగతం పలికిన పాఠశాల సిబ్బంది నాయకులు, కార్యకర్తలు.పాఠశాలలో నిర్వహించిన సరస్వతి పూజలో పాల్గొని.....విద్యార్థులను ఆశీర్వదించినసుధా రెడ్డి అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 17 నుండి రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తుంది దానిలో భాగంగా పాఠశాల నుండి 17 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తున్నారు . పరీక్ష రాస్తున్న విద్యార్థులు మంచిగా పరీక్షలు రాసి స్కూల్, సిబ్బంది, తల్లితండ్రులకు గొప్ప పేరు తెచ్చి ఉన్నత స్థాయికి వెళ్ళాలని విద్యార్థులకు పిలుపునిచ్చిన అనంతరం విద్యార్థులతో ముచ్చటించిన పులివర్తి సుధా రెడ్డి ఈ నెల17 తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థుల సౌకర్యార్థం సొరకాయపాల్యం జిల్లా ఉన్నత పాఠశాలకు బెంచీలు వితరణ చేయడం జరిగిందని తెలిపిన దాత ప్రొఫెషనల్ కొరియర్ అధినేత ఆర్. బాబు నాయుడు. సొరకాయపాళ్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సుమారు 6 లక్షల రూపాయలతో 62 బెంచీలు వితరణ చేసిన దాత ప్రొఫెషనల్ కొరియర్ అధినేత ఆర్. బాబు నాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినపులివర్తి సుధా రెడ్డి ,62 బెంచీలను సొరకాయల పాలెం ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ కు అందజేసిన ఎమ్మెల్యే సతీమణి పులివర్తి సుధా రెడ్డి దాత ప్రొఫెషనల్ కొరియర్ అధినేత ఆర్. బాబు నాయుడు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిరుమలరెడ్డి దంపతులు, నాయకులు చినబాబు, సుబ్ర మణ్యం నాయుడు, మండల విద్యాశాఖ అధికారి,పాఠశాల సిబ్బంది, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ ఆరిమెను గంగమ్మ గుడికి గ్రానైట్ వితరణ

ప్రజాభూమి, రామచంద్రపురం



తిరుపతి జిల్లా, రామచంద్రపురం మండలం, పరమాల గ్రామం నందు నూతన శ్రీ ఆరిమెను గంగమ్మ ఆలయానికి గ్రామస్థుల అభ్యర్థన మేరకు ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ 1200 చదరపు అడుగులు గ్రానైట్ (70,000రూ విలువ ) అందించారు. సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ పురాతన కాలం నుంచి మన గ్రామాలలో వెలిసిన అమ్మవారి దేవాలయాలను, వారి మహిమలను భవిష్యత్ తరాలకు తెలిపి గ్రామ దేవాలయాలను అభివృద్ధి చేసుకోవడం ప్రతి ఒక్క హిందూ బాధ్యతని తెలిపారు.

## మామిడిలో ఫ్రూట్ కేర్ యాక్టివిటీస్ మార్కెటింగ్ పైన రైతులకు అవగాహన....ఉద్యాన అధికారి బి.దశరథ రామిరెడ్డి..!

### మామిడి గుజ్జు పరిశ్రమలతో నేరుగా సత్సంబంధాలు పెట్టుకోవడం వలన దళారుల వ్యవస్థను అరికట్టవచ్చు....

ప్రజా భూమి, చంద్రగిరి:




తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం దామలచెరువు పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం మామిడి రైతులకు ఉద్యాన శాఖ అధికారిణి ఎస్.శైలజ ఆధ్వర్యంలో మామిడిలో ఫ్రూట్ కేర్ యాక్టివిటీస్ మరియు మార్కెటింగ్ పైన రైతులకు అవగాహన నిర్వహించడం జరిగింది.జిల్లా ఉద్యాన అధికారి బి.దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ రైతులు సంఘాలను ఏర్పాటు చేసుకోవడం, మామిడి గుజ్జు పరిశ్రమలతో నేరుగా సత్సంబంధాలు పెట్టుకోవడం వలన మధ్య దళారుల వ్యవస్థను కొంత వరకు అరికట్టవచ్చని పేర్కొన్నారు.టేబుల్ రకాలను బయటి రాష్ట్రాలకు,పొరుగు దేశాలకు అధిక ధరకు రైతు సంఘం సహకారంతో అధిక ధరకు అమ్మే అవకాశం ఉంటుందని, ప్రభుత్వం సంఘాల అభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తోందని తెలిపారు.మామిడిలో ఫ్రూట్ కవర్స్ యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించారు,టేబుల్ వెరైటీస్ కు పెద్ద నిమ్మకాయ పరిమాణంలో ఉన్నప్పుడు ఫ్రూట్ కవర్స్ కట్టడం వలన కాయ నాణ్యత పెరిగి రైతు రెట్టింపు ధరకు పంటను అమ్మవచ్చని తెలిపారు.ఒక హెక్టారుకు పది వేలు ఫ్రూట్ కవర్స్ కు పది వేలు రూపాయలు రాయితీ ఇస్తుందని,రైతులు ఈ సదవకాశాన్ని వినియోగించు కోవాలని తెలిపారు.రైతులు పూర్తి సమాచారం కొరకు సంబంధిత రైతు సేవా కేంద్రాలలో సంప్రదించాలని తెలిపారు.రాస్ కె.వి.కె. సీనియర్ శాస్త్రవేత్త పి.ఎస్.సుధాకర్ మాట్లాడుతూ జొన్న గింజ దశలో ఉన్న మామిడికీ తప్పకుండా నీరు అందించాలని,ఎండ తీవ్రతను బట్టి7లేదా10రోజులకు ఒకసారి నీరు పెట్టాలని,నీరు పెట్టడం వలన పిందె రాలే శాతం తగ్గుతుందని తెలిపారు.సరైన నీటి యాజమాన్యం పాటించకుండా ప్రతి రోజు నీరు పెట్టడం వలన పిందెలు ఎక్కువ రాలడమే కాకుండా,తెగుళ్ల సమస్యలు,పోషకాలు లోపం ఎక్కువ అవుతుందని తెలిపారు.పది సంవత్సరముల పైబడిన తోటలకు ఒక్కో చెట్టుకు300లీటర్ల నీరు అవసరం అవుతుందని తెలిపారు.ప్రస్తుతం వాతావరణంలో వేడి శాతం,గాలిలో తేమ శాతం పెరగడం వలన నల్ల తామర పురుగు ఉధృతి అధికం అయ్యే ప్రమాదం ఉందని అన్నారు.కనుక నివారణకు ఎక్స్ పోనస్-0.3మి.లీ(లేదా)స్పైనోసాడ్-0.3మి.లీ,లేదా వేపనూనె-3 మి.లీ(లేదా)అజాడిరక్టిన్ 10000పి.పి.ఎం-1 మి.లీ.,మాంకోజెబ్-2.5 గ్రా.,బోరాన్-1 గ్రా.మరియు గమ్ 0.5మి.లీ ఒక లీటరు నీటికి కలిపి బఠాణీ గింజ పరిమాణంలో పిచికారి చేయాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమానికి మండల ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ, మండల వ్యవసాయ అధికారి పుష్పలత,మాజీ ఉద్యాన అధికారి సుబ్బారెడ్డి,దామలచెరువు పంచాయతీ సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ,గ్రామ ఉద్యాన సహాయకూరాలు దేవకీ,రైతు సేవా కేంద్ర సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## ఇంటెల్ సంస్థకు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు

### - ఇంటర్న్ షిప్ కింద నెలకు రూ.45 వేలు స్టైఫండ్

### - క్యాంపస్ సెలక్షన్ ద్వారా 7 మంది ఎంపిక

ప్రజాభూమి, వేంపల్లె




ఇడుపులపాయలోని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ఇంజనీరింగ్-3(ఇసిఇ) చదువుతున్న విద్యార్థులు ఇంటర్న్ షిప్ కింద దిగ్గజ ఐటీ సంస్థ ఇంటెల్ కీ ఎంపికైనట్లు డైరెక్టర్ కుమారస్వామి గుప్తా వెల్లడించారు. క్యాంపస్ సెలక్షన్ ద్వారా 7 మంది విద్యార్థులు ఎంపికై, ఒక్కొక్కరికి ఇంటర్న్ షిప్ కింద ఏడాది పాటు నెలకు రూ. 45 వేల చొప్పున స్టైఫండ్ లభించనున్నట్లు తెలిపారు. వీరి పట్ల డైరెక్టర్ తో పాటు పరిపాలనాధికారి రవికుమార్, ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ వినోద్, అధికారి సుందర్, ఇసిఇ బ్రాంచ్ ప్రొఫెసర్లు సుధాకర్ రెడ్డి, అరుణ్ కుమార్ రెడ్డి, మదన్ కుమార్ లు విధ్యార్థులను అభినందించారు.

## ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ - విద్యార్థులకు అవగాహన

ప్రజా భూమి ఒంటిమిట్ట:



సమాజ భద్రతలో పోలీసుల పాత్ర, వారి విధులు, నేరనివారణ విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసుల ఆహ్వానం మేరకు శ్రీ సాయి భారతి హై స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట ఏఎస్ఐలు మోహన్ రావు, ఆనందరావు, హెడ్ కానిస్టేబుల్స్ దస్తగిరి, హెచ్ సి, సుబ్బరాజు, మరియు స్టేషన్ సిబ్బంది విద్యార్థులకు పోలీస్ శాఖ యొక్క పని విధానం గురించి సమగ్రంగా వివరించారు. పోలీస్ స్టేషన్‌లోని విభాగాలు, కేసుల నమోదు, దర్యాప్తు విధానం, నేర పరిశోధనలో ఫోరెన్సిక్ సాంకేతికత వాడుక, కమాండ్ కంట్రోల్ వ్యవస్థ గురించి వివరించారు. స్టేషన్‌లో ప్రదర్శించిన ఆయుధాలు, కమ్యూనికేషన్ పరికరాలు, సాంకేతిక విధానాలను విద్యార్థులు ఆసక్తిగా పరిశీలించారు.అంతేకాకుండా, ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాలు, మత్తు పదార్థాల దుర్వినియోగం, ట్రాఫిక్ నిబంధనలు వంటి కీలక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఆన్‌లైన్ మోసాలు, హాకింగ్, మహిళల భద్రత వంటి విషయాలపై ప్రత్యేకంగా వివరించారు. విద్యార్థులు పోలీస్ అధికారులను ప్రశ్నిస్తూ తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. స్టేషన్‌లోని విభిన్న విభాగాలను పరిశీలిస్తూ పోలీసుల కృషిని గుర్తించారు. భవిష్యత్తులో పోలీస్ శాఖలో చేరి సమాజానికి సేవ చేయాలనే ఉత్సాహం ఏర్పడిందని పలువురు విద్యార్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట పోలీస్ సిబ్బంది, శ్రీ సాయి భారతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుబ్బరామయ్య, ఉపాధ్యాయులు శివ నాయక్, రాజా, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఓపెన్ హౌస్ కార్యక్రమం విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంచడంతో పాటు, పోలీస్ శాఖపై నమ్మకం, గౌరవం పెంచేలా చేసింది.పోలీసుల పిలుపుఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ, "పిల్లలు భవిష్యత్ పౌరులు. సమాజంలో క్రమశిక్షణ, చట్టపాలన, భద్రతపై అవగాహన కల్పించేందుకు ఈ తరహా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి" అని అన్నారు.

## ఎ.పి.పి.యు.1104 యూనియన్ లో నూతన సభ్యత్వ నమోదుల కార్యక్రమం

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ -1104 కార్మిక సంఘం నందు 30 మంది సభ్యులపైనే వివిధ విద్యుత్తు కార్మిక సంఘాల నుండి ఎ.పి.ఈ.ఈ.యు.1104 యూనియన్ లో నూతన సభ్యత్వంను తీసుకున్నారు. గురువారం స్థానిక విద్యుత్ కార్మిక భవనం నందు ఏర్పాటుచేసిన విద్యుత్తు కార్మికుల సమావేశంలో సీనియర్ నాయకులు తాడిపత్రి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి అనుచర కార్మికులు నూతన సభ్యత్వమును తీసుకున్నారు. ఈ నూతన సభ్యత్వ కార్యక్ర మానికి హాజరైన ఎ.పి. ఈ. ఈ.యు.-1104 ప్రకాశం ప్రాంతీయ శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఆర్ సంజీవరావు, సిహెచ్ హరికృష్ణ లకు విద్యుత్ కార్మికులు పలు ప్రధాన సమస్యలను వారి దృష్టికి తీసుకు రాగ ఆ సమస్యను పరిష్కరించేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. 1104 యూనియన్ ఏ ఒక్క కులానికో వర్గానికి చెందినది కాదని కార్మికుడే నాయకుడిగా ఉంటారని తద్వారా కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ముందంజలో ఈ యూనియన్ ఉంటుందని తెలిపారు. నూతన సభ్యత్వం తీసుకున్న సభ్యులు యూనియన్ బలోపేతానికి వారి వంతుగా కృషి చేయాలని కోరారు. ఈ నూతన సభ్యత్వ కార్యక్రమంలో ప్రాంతీయ శాఖ కార్యవర్గ సభ్యులు బి.సురేష్, ఏవి ప్రతాప్, యు.రవిశంకర్ లు మరియు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కె మల్లికార్జునరావు, రవికాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.సుబ్బారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్.ఉస్మాన్ మరియు యూనియన్ కార్యవర్గ సభ్యులు కె.వి.రమణారెడ్డి, వి జోసఫ్, టి, రామలింగారెడ్డి, పి రమణమూర్తి. డి బంగారు రెడ్డి, ఎస్. శివరామకృష్ణ, షేక్ ముబారక్, షేక్ ఖాదర్బాషా, షేక్ నన్నే సాహెబ్, కే.వెంకటరెడ్డి, కే. రమేష్, సయ్యద్ రెహమాన్, బి. పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677